THE ANDHRA PATRIKA, MADRAS.



ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రికి
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ సీతాపతి కృష్ణమూర్తి శాస్త్రి సిద్ధాంతి గారిచే గణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో పాంచమాన, దృక్సిద్ధాంతప్రకారం గుణింపబడిన రెండుపదరుల తిథి, నక్షత్రాదుల వేర్పేరునాడీ బడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు. ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0.
రైలుఖర్చులు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేసారి కొనువారి పేరునామ ముఖపత్రమున ముద్రింపబడును. వివరములకు వ్రాయండి :
మేనేజరు - ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118

సంపుటం 37. సంచిక నెం. 331 వికృతి సం॥ ఫాల్గున శు॥ పంచమి సోమవారం 12-3-1951

విడిపత్రిక వెల 1 అణా.

మలయాలోని చైనా వాసుల స్థితి పరిశీలన

త్వరలో ప్రతినిధివర్గం ప్రయాణం

పారిస్, మార్చి 10: "మలయాలో ప్రభుత్వంచే హింసింప బడుతున్న చైనావాసుల పరిస్థితులను పరిశోధించే నిమిత్తం చైనా ప్రతినిధివర్గం త్వరలో మలయాకు బయలుదేరు" ఈన్నట్లు చైనా ప్రభుత్వం బ్రిటిష్ ప్రధాని అట్లీకి తెలియపరిచినదని పీకింగ్‌రేడియో ప్రకటించింది.

పీకింగ్‌రేడియో ఇంకా ఇలా ప్రకటించింది:-"క్రిందటిఏడాది సమంబరు నెల నుండి ఇప్పటివరకు మొత్తం 2,818 మంది చైనావాసులు వాలంగు జట్లుగా మలయానుండి చైనాకు తరిమివేయబడ్డారు.

"మరోజట్టు మార్గమధ్యలో ఉన్నది. అరవ, పీడవ జట్లుకూడా ఏ నిమిషంలోనైనా మలయానుండి పంపబడేస్థితిలో ఉన్నవి."

కొంతమంది చైనీయు రాజకీయ నిర్బంధితులు, వారి కుటుంబాలు గత సంవత్సరం ఆఖరున దక్షిణ చైనారేవు నగరాలకు పంపబడినట్లు మలయాలోని అధికార వర్గాలవారికి తెలుస్తున్నది. కాని, ఈ సంవత్సరం చైనా వాసులు ఎవరూ అక్కడినుండి పంపబడి ఉండలేదట.

నూతన బ్రిటిష్ విదేశాంగ మంత్రి మారిసన్

లండన్, మార్చి 10: బ్రిటిష్ విదేశాంగ మంత్రిగా నియుక్తుడైన హెర్బర్ట్ మారిసన్ సోమవారంనాడు తన నూతన పదవిలో ప్రవేశిస్తారని తెలుస్తున్నది. ఆయన విదేశాల ప్రతినిధులతో సోమవారంనాడు సంభాషణల ప్రారంభించవలసి ఉన్నది.

విదేశాంగమంత్రి పదవికి రాజీనామా సమర్పించిన ఎర్నెస్టు బెవిన్ తన వ్యవహారాలు సర్దుకుంటుకునే నిమిత్తం గత రాత్రి బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి వచ్చారు. ఆయన [illegible] బాల బలహీనంగాఉన్న కారణం [illegible] ప్రకటించుకుని వదుస్తున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులకై [illegible] ఇక్కడికి వచ్చిన ఇటలీ [illegible] పారిస్‌లో, విదేశాంగమంత్రి కౌంట్ [illegible] తో మారిసన్ సంభాషణలు ప్రారంభించారు.

అంతేకాక, పారిస్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల ప్రతినిధులు సమావేశమవుతున్న సంభాషణలపై పారిస్ నుండి బ్రిటిష్ ప్రతినిధులు పంపే నివేదికలనుకూడా ఆయన పరిశీలించవలసి ఉన్నది.

హెన్రీకోయిలీ అధ్యక్షతన కొత్త ఫ్రెంచి మంత్రివర్గం

చాలామంది పాతసభ్యులకు స్థానం

పారిస్, మార్చి 10: ఫ్రెంచి ప్రధాన మంత్రిగా నిన్నటిరోజున ఫ్రెంచి జాతీయ సభచే ఎన్నుకొనబడిన రాడికల్ పక్షనాయకుడు డాక్టర్ హెన్రీకోయిలీ నేడు తన మంత్రివర్గంలోని సభ్యుల పేర్లు ప్రకటించారు.

ఇది ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం అధికారంలోనికి వచ్చిన 14 వ మంత్రివర్గం. ఈ మంత్రివర్గంలోని సభ్యులలో చాలామంది వెనుకటి మంత్రివర్గం లోనివారే.

మంత్రివర్గంలోని ప్రధాన సభ్యులలో ఈ క్రిందివారు ఉన్నారు:-ప్రధాని, దేశాంగ శాఖ-డాక్టర్ కోయిలీ ఉపప్రధానులు రెనె ప్లెవెన్, జార్జిబిడా యూరపుసంఘ వ్యవహారాలశాఖ-గైమాలెట్. ఇండోచైనా వ్యవహారాలశాఖ-జీన్ లెటోర్నో. న్యాయశాఖ-రెనీమేయర్. విదేశాంగశాఖ-రాబర్ట్ షూమన్. రక్షణశాఖ-జ్యూల్సమాక్.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపై మలాన్ మొండిపట్టు

ట్రిగ్వీలీకి యూనియన్ ప్రభుత్వ ప్రతినిధి లేఖ

త్రైపాక్షికచర్చలకు ఇండియా పాకిస్థాన్ల ధోరణే ఆటంకంగా వున్నదట

లేక్‌సక్సెస్, మార్చి 10: దక్షిణాఫ్రికాలోని భారతీయుల విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం సహించమని ప్రకటిస్తూ, ఈ విషయంపై ఇండియా, పాకిస్థాన్‌లతో చర్చించడానికి అంగీకరిస్తున్నట్లు దక్షిణాఫ్రికా ప్రభుత్వం నేడు పునరుద్ఘాటించింది.

ఐక్యరాజ్య సమితిలోని దక్షిణాఫ్రికా ప్రతినిధి జె.ఆర్. జోర్డాన్ ఈ సందర్భంలో సమితి కార్యదర్శి ట్రిగ్వీలీకి పంపిన లేఖలో ఇలా తెలియపరిచారు:—

"ఇది సంపూర్ణంగా దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి మూర్తిమే సంబంధించిన దేశాంగ వ్యవహారం. ఈ విషయంలో సమితి తీసుకునే చర్యలు జోక్యమే అవుతాయి."

ఆ లేఖలోని ప్రధాన విషయాలు ఇవి:—

(1) "దక్షిణాఫ్రికాలోని భారతీయుల పరిస్థితులపై చర్చించేనిమిత్తం త్రైపాక్షిక సమావేశం జరుపవలసినదని ఇండియా, పాకిస్థాన్ దక్షిణాఫ్రికాలను ఆదేశిస్తూ 1950 డిసెంబరు 2 వ తేదిని సమితి జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని దక్షిణాఫ్రికా అంగీకరించలేదు.

(2) "1951 ఏప్రిల్ 1 వ తేదిలోగా అంగీకారం కుదురనిపక్షంలో ఉభయపక్షాలకు తోడ్పడడానికి ముగ్గురు సభ్యుల సంఘం నియమించాలనే ప్రతిపాదనను కూడా దక్షిణాఫ్రికా అంగీకరించలేదు.

(3) "సమితికి వెలుపల ఇండియా, పాకిస్తానులతో చర్చలు జరపడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇంకా సంసిద్ధంగానే ఉన్నది."

ఈ సందర్భంలో ఇండియా, పాకిస్తానులు అవలంబిస్తూన్న వైఖరి ఇంతవరకు మార్పు పొందలేదనీ, అందువల్ల త్రైపాక్షిక సమావేశం జరుగకపోవడానికి ప్రతిబంధకంగా ఉన్నది దక్షిణాఫ్రికా కాదనీ, ఆ లేఖలో వున్నది.

చెక్ రక్షణశాఖ డెప్యూటీ మంత్రిపై దేశద్రోహ నేరం

ప్రాగ్, మార్చి 10: చెకోస్లొవాకియా జాతీయరక్షణశాఖ డెప్యూటీమంత్రి జనరల్ రెయినిక్‌పై ప్రభుత్వం దేశద్రోహ నేరం ఆరోపించినట్లు నేటి రాత్రి ప్రాగ్ లో ప్రకటన జరిగింది.

ఇనుముకాని ఇతర లోహాల పరిశ్రమాభివృద్ధి

హరికృష్ణమేహతాబుగారి ఉపన్యాసం

ఢిల్లీ, మార్చి 10: ఇనుముకాని ఇతర లోహముల పారిశ్రామికుల సంఘముయొక్క అయిదవ వార్షిక సమావేశమును ప్రారంభించుచూ ఇండియా ప్రభుత్వ పారిశ్రామిక శాఖామంత్రి హరికృష్ణ మేహతాబుగారు యిట్లు చెప్పిరి:

ఇనుముకాని యితర లోహముల ప్రపంచ వ్యాపార కూటములో భారతదేశమునుకూడా చేర్చుటకు ఇండియా ప్రభుత్వము ఆలోచించుచున్నది.

భారతదేశముకూడా యీ వ్యాపారములో చేరి తన శక్తుకు తాను సప్లయిచేయగల సరకును ప్రపంచమునకు సప్లయిచేయవలెను. ఈ లోహముల ఉత్పత్తి విషయములో గవర్నమెంటు సహాయము చేయగలదు. కొందరు ప్రవీణులను జపానుకు పంపవలెనని గవర్నమెంటు యోచించుచున్నది. లేదా జపానులోని ప్రవీణులను కొందరిని యిచటకు పిలిపింపదలంచుచున్నారు.

భారతదేశములోని ఖనిజములను కుద్దిచేయుటకు విదేశీయ పారిశ్రామిక సంస్థలు కొన్ని పూనుకొని పనిచేయదలంచినట్లుగా ఇండియా గవర్నమెంటుకు సూచించెను.

రష్యా బడ్జెట్‌పై సుప్రీం సోవియెట్ ఆమోదం

ఈ ఏడాది 72130 లక్షల రూబుల్సు మిగులు

మాస్కో, మార్చి 10: సోవియెట్ ఆర్థిక శాఖామంత్రి ఆర్సెనీ జవరేవ్ క్రిందటి బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సుప్రీం సోవియెట్ ఈరోజున ఆమోదించింది. 1951 లో ప్రభుత్వపు ఖర్చులకు బడ్జెట్‌లో క్రిందటి ఏడాదికన్నా 1607,60,00,000 రూబుల్సు ఎక్కువగా కేటాయించారు. ఇది గత సంవత్సరంలో ప్రభుత్వపు ఖర్చులకన్న నూటికి దాదాపు నాలుగువంతులు ఎక్కువ.

బడ్జెట్ ననుసరించి రష్యా మొత్తం ఆదాయం 45871,60,00,000 రూబుల్సు అనీ, 45150,30,00,000 రూబుల్సు మొత్తం ఖర్చులనీ తెలుస్తున్నది. ఈ సంవత్సరం 721,30,00,000 రూబుల్సు మిగులు ఉన్నది.

ఈ ఏడాది రక్షణవ్యయం గత సంవత్సరం లోకన్న నూటికి 21 వంతులు ఎక్కువ.

గత సంవత్సరం మొత్తం ఆదాయంలో నూటికి 18.5 వంతులు మాత్రమే రక్షణకు కేటాయించడ మైనది.

కూర్గ్‌పై మైసూరు హైకోర్టు అధికారం

న్యూఢిల్లీ, మార్చి 10: మైసూరు హైకోర్టు అధికారమద్దును కూర్గు దాకా విస్తరింపజేసే విషయం ప్రభుత్వంవారి ఆలోచనలో ఉన్నదని సి. రాజగోపాలాచార్యులు గారు ఇవాళ పార్లమెంటులో [illegible] పలికించారు. కూర్గు చీఫ్ కమిషనరు ఈ [illegible] చేశాడనీ, తప్పకుండా ఆ అధికారాన్ని విస్తరింపజేయవలసిందేనని ఏక గ్రీవంగా సిఫారసు చేస్తూ కూర్గు లెజిస్లేటివ్ కౌన్సిలు అక్షరాలా దాన్ని బలపరుస్తూ తీర్మానించిందనీ కూడ ఆచార్యులవారు చెప్పారు.

"కూర్గును మైసూరులో విలీనం చేయడానికి ఇదేమీ నాందియా? " అని అడగ్గా, విలీనానికీ దీనికీ ఏమీసంబంధం లేదనీ, న్యాయ వ్యవహారాల సవ్య పరిష్కార సౌకర్యమే దీని పరమార్థమనీ ఆయన అన్నారు.

భారతప్రభుత్వంతో అఖిలభారత రైల్వేపనివారి రాయబారాల వైఫల్యం

తదనంతర కార్యక్రమ నిర్ణయానికి ఏప్రిల్ 24 న బొంబాయిలో సమాఖ్య సర్వసభ్య సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 10: రైల్వేపనివారికి, ప్రభుత్వానికి మధ్య ఉన్న వివాదాలు పరిష్కరించే ప్రయత్నంలో అఖిలభారతరైల్వే పనివారి సమాఖ్య కేంద్ర రైల్వే శాఖతో జరిపిన రాయబారాలు భగ్నమైనవని సమాఖ్య ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

రైల్వేపనివారి సమాఖ్య కార్యనిర్వాహక వర్గసభ్యులు ఈ రోజున కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగారును, రైల్వేసంఘ సభ్యులను కలుసుకుని ఒక గంటపైగా చర్చలు జరిపారు. కరవుభత్యం పెంచాలనీ, తాత్కాలిక పనివారిని ఖాయం చేయాలనీ, పనివారికి తగినసౌకర్యాలు కల్పించాలనీ సమాఖ్య కోరుతున్నది.

ఆ యా వివాదాలను మధ్యవర్తి నిర్ణయం ద్వారా పరిష్కరించుకొనవచ్చునని రైల్వే పనివారి సమాఖ్య ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించలేదు.

నేటి సమావేశం హఠాత్తుగా మధ్యలో నిలిపివేయబడినదని సమాఖ్య ప్రతినిధి సూచించారు.

అనంతరం కార్యనిర్వాహకవర్గం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షతన క్రింద సమావేశమై, ఏప్రిల్ 24 వ తేదీని బొంబాయిలో అఖిలభారత రైల్వేపనివారి సమాఖ్యను సమావేశపరచడానికి నిర్ణయించింది. ప్రభుత్వం రాయబారాలు భగ్నంకావంపై కార్యనిర్వాహకవర్గం సమాఖ్య సర్వసభ్య సమావేశానికి నివేదిస్తుందని తెలుస్తున్నది.

రైల్వేపనివారి కష్టాలు తొలగించడానికి ప్రభుత్వం అంగీకరించకపోతే, సమ్మెజరిపే విషయంలో సమాఖ్య సభ్యులయిన 9 లక్షల మంది పనివారి అభిప్రాయం తెలుసుకునే నిమిత్తం బాలట్ జరపాలని రైల్వేపనివారి సమాఖ్య లోగడ చెన్నపురి సమావేశంలో నిర్ణయించింది. ఆ నిర్ణయానుసారం ఇక ముందు తీసుకోనవలసిన చర్యలను పరిశీలించి రైల్వేపనివారి సమాఖ్య జాతీయ సమావేశం తదనంతర కార్యక్రమాన్ని నిర్దేశిస్తుంది.

ఈలోగా ఎట్టి అవాంతర పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉండవలసిన దని సమాఖ్యసభ్య సంఘాలకు కార్యనిర్వాహకవర్గం సూచించ నున్నట్లు సమాఖ్య ప్రతినిధి పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

కొరియాయుద్ధం:

హోంగ్చాన్ నదీ ప్రాంతానికి కమ్యూనిస్టుల తిరోగమనం

టోకియో, మార్చి 11: కొరియా మధ్య రంగంలో 40 మైళ్ల నిడివిని వ్యాపించిఉన్న, అమెరికన్ ఒకటవ, తొమ్మిదవ పటాలములు, జనరల్ మేక్స్‌వెల్ రిడ్జికి ఆధిపత్యాన ముందుకు దూసుకొని వెడుతున్నది. సమితి సేనలు ఢాకకు తాళలేక కమ్యూనిస్టుసేనలో ప్రధానభాగం 10 మైళ్లు తిరోగమించినది.

నాలుగు అమెరికన్ దళములు, కొమన్వెల్తు పటాలము, గ్రీక్ పటాలము, బురదమయమైన రోడ్లు వంబడిగా కొండ గట్టల గుండా నెమ్మది నెమ్మిగా పురోగమిస్తున్నది. గట్టల మలుపుల్లోనూ, పర్వత శిఖరాలపైనుండి కమ్యూనిస్టులు, సమితి సేనలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. అయితే కమ్యూనిస్టుసేనలో ప్రధానభాగం, పుఖాన్ ఉపనదియైన హోంగ్చాన్ ప్రాంతానికు ఉపసంహరింపబడినది. ఈ ప్రాంతము, 38 వ అక్షాంశమునకు దక్షిణముగా 8 మైళ్లలో ఉన్నది.

ఇక తూర్పు రంగంలో ఉత్తర కొరియన్ రెండవ పటాలము సమితిసేనలను, భీషణంగా ప్రతిఘటిస్తున్నది. ఇది పర్వతమయప్రాంతమగుటచే పోరాటం ఉత్తర కొరియన్లకు అనువుగా ఉన్నది. గత వారం, హుజిన్‌బురికి ఉత్తరంగా వున్న ఒక కొండకనుమగుండా, కమ్యూనిస్టు సేనలు, ఆకస్మికంగా, అతివేగంగా వచ్చిపడి, దక్షిణ కొరియన్ 7 వ డివిజన్ శ్రేణిని ఛిన్నాభిన్నం చేసినవి.

టాంకులు, పురోభాగాన నిడుకొని, 25 వ అమెరికన్ దళము, నెవూల్‌కు 15 మైళ్లలో ఉన్న పుఖాన్ నదీలోయకు ఉత్తరంగా సాగి వెడుతున్నది.

మొరాకో సమస్యాపరిష్కారానికి ఫ్రాన్సుపై భారతదేశం వత్తిడి తేవాలట

నెహ్రూ ప్రభృతులతో మొరాకో స్వాతంత్ర్యోద్యమ నాయకుని సంప్రతింపులు

న్యూఢిల్లీ, మార్చి 10: మొరాకో స్వాతంత్ర్యోద్యమ నాయకుడు షాల్లీమెక్కి ఈ వేళ ఇక్కడ పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, మొరాకోవివాదంలో మధ్యవర్తిత్వం వహించవలసిందిగా భారతప్రభుత్వానికి విజ్ఞప్తిచేయ గోరుతున్నానని, ఫ్రెంచిసామ్రాజ్య వాదంపట్ల అధిక్షేపణతెలుపుతూ భారతప్రజలు టెలిగ్రాములూ సందేశాలూ పంపాలనీ అభ్యర్థించారు.

"భారతప్రభుత్వం ముందు రాయబారాల ద్వారా యీ వ్యవహారాన్ని చక్కచేయడానికి ప్రయత్నించాలి, అది విఫలమైతే, భారతా మండలికి కూడా యీ వివాదను తీసుకుని వళ్ళాలని నేను విజ్ఞప్తిచేయదలిచాను."

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నందుకు అల్జీరియాలో 40 వేలమందిప్రజల్ని ఫ్రెంచి ప్రభుత్వం జైలులో వేసిందని ఆయనవల్లడించాడు. ఇండియాలో ఉత్తరఆఫ్రికాస్థితిగతులు తెలుస్తూ వుండగలందులకు అల్జీరియా మొరాకో జాతీయవార్తా ప్రచారకేంద్రం ఒకటి నెలకొల్పదలచానని ఆయనచెప్పారు.

మెక్కి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూను విదేశాంగశాఖ వుద్యోగులను, సోషలిస్టు నాయకులు జె. పి. నారాయణ్, డా॥ రామమనోహర లోహియాగారలను కలుసుకున్నారు. మెక్కి మార్చి 13 వ తేదీన బొంబాయికి బయలుదేరిపోతారు. అక్కడ్నించి ఆయన ఇరాక్ వెళ్తారు. ఈయన ఇండియాకు వస్తూ దోవలో పాకిస్థాన్ ప్రభుత్వంతో కూడా సంప్రతింపులు జరిపారు.

ఫ్రెంచి చర్యల నిరసన

పారిస్, మార్చి 8: ఫ్రెంచి మొరాకోలోని ఫ్రెంచి ప్రభుత్వము అక్రమముగా వ్యవహరించుచున్నదని యీజిప్టులోని పత్రికలు చేసిన వార్తాప్రకటనలను గర్హించుచు ఫ్రాన్సులోని పార్లమెంటు సభ్యులు నేడు అసెంబ్లీలో నేడు ఒక అధిక్షేపణ తీర్మానము చేయబడెను.

మొరాకో ప్రజలను ఫ్రెంచి అధికార్లు పీడించుచున్నందుకు అధిక్షేపిస్తూ కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదించిన తీర్మానము నిరాకరింపబడెను. మొరాకోలోని వ్యవహార పరిస్థితులను గూర్చి నివేదించుటకు ఒక కమిటి నియమింపబడెను.

ఫ్రాన్సులో నున్న యీజిప్టు రాయబారి యగు అహమ్మదు సర్వాత్ బేగాను యీజిప్టుకు పిలిపింపబడిరి. ఈజిప్టు ప్రభుత్వంతో మాట్లాడుటకు రావలసినదిగా కోరబడిరి. ఈజిప్టులో నున్న ఫ్రెంచి రాయబారి కూడా త్వరలోనే యీజిప్టునుండి ఫ్రాన్సుకు వచ్చి మొరాకో విషయములో యీజిప్టు వైఖరి ఎట్లున్నదో వివరించెదరు.

పాకిస్తాను ప్రజలు ఒకలక్ష మందికై గా కరాచీ వీధులలో పెద్ద ఊరేగింపుగా బయలుదేరి మొరాకోలో ఫ్రెంచివారి చర్యలను ఖండిస్తూ కేకలువేసిరి. అఖిలప్రపంచ ముస్లిం యువజనసంస్థయొక్క ప్రేరణమువల్ల యీ ఆర్భాటప్రదర్శనము కరాచీలోజరిగెను. కరాచీలోని ఫ్రెంచిరాయబారి కార్యాలయము వద్దకుపోలీసు వచ్చిరి. కాని పోలీసులు కార్యాలయమువద్దకు కాపలాయుండి జన సమూహమును రానియ్యలేదు. లాఠీచార్జి చేయబడెను.

మొరాకోలోని మహమ్మదీయ సోదరుల యెడ సానుభూతిని వెల్లడించుటకై సమ్మెలు చేయవలెననియు అధిక్షేపణసభలు చేయవలెననియు ఊరేగింపులోని జనులు కేకలువేసిరి. స్కూళ్లు, బజారులు మూసివేయబడెను.

మొరాకోప్రజలకు సాయంగా పై చదువుల వాలంటీర్లను మొరాకోదేశానికి పంపవలెనని తీర్మానం చేయబడెను.

మొరాకోసమస్య పరిష్కారం అయ్యేవరకు ప్రతిదినమూ శ్రద్ధవహించి పనిచేయుటకై ఒక కమిటీనికరాచీలో అఖిలప్రపంచ మహమ్మదీయమహాసభ నియమించెను. ఈకమిటీలో సభ్యుడుగా కరాచీలోని యీజిప్టురాయబారి కూడా చేరియున్నాడు.

అమెరికా సలహా

కైరో, మార్చి 10: మొరాకో విషయమై అంతి తీవ్రతవద్దని ఈజిప్టులోని అమెరికా రాయబారి ఈజిప్టు ప్రభుత్వానికి సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది. ఉత్తర ఆఫ్రికా విషయంలో అమెరికా మధ్యవర్తిత్వం వహించదనీ, కాని వుభయపక్షాలకు సామరస్యంగా సమాధానం కుదరాలని తాము వాంఛిస్తున్నామనీ ఆయన చెప్పాడు.

పారిస్‌లోని ఈజిప్టు రాయబారి ఈవేళ ప్రొద్దున ఫ్రెంచి విదేశాంగమంత్రిని కలుసుకొని మొరాకో విషయమై ఈజిప్టు వైఖరిని వివరించాడు.

"మీ ఇష్టప్రకారం వోట్లు యివ్వండి"

పండితనెహ్రూ ఉద్బోధ

కార్నాలు, మార్చి 10: నిజాఖేరికి పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు వెళ్ళి ఢిల్లీకి తిరిగివస్తూ చుండగా, కార్నాలువద్ద జన సమూహములు వారి దర్శనముకొరకై వారి మోటారుకొరకును ఆపిరి. అచటజనసమావేశములో ఉపన్యసించుచు ఇట్లనెప్పెను.

రాబోవు ఎన్నికలయందు మీకుయిష్టమైన వారికి మీవోట్లు యివ్వండి. కాని, యీ పవిత్రమైన ప్రజాస్వామ్యధర్మమును మీరు నిర్వర్తించుటలో భారతజాతియొక్క క్షేమాభ్యుదయమును ముఖ్యంగా దృష్టియందుంచుకోవలెను.

మీరు సమర్పించెడి వివిధప్రతినిధులందు యాచకులవలె మీసమీపాల కోరికలను తీర్చవలసినదని వేడుకొనుము ఔన్నత్యమును చెలియట్టుకొని రావడం మానివేయవలెను. ఇదంతా విదేశపరిపాలనాధికారంలోఅలవాటైనపద్ధతి. మనకు స్వాతంత్ర్యంవచ్చి ౧౪ సం॥ లైనది. ఈ గ్రామస్థులు మనమధ్యనున్న కష్టనిష్ఠురములన్నియు రాష్ట్రప్రభుత్వమునకు నివేదించవలసినవే. ముఖ్యమంత్రులైన భార్గవగారికి యీ విషయములను నివేదింపుడు.

దేశాభివృద్ధికి చెయిస్టివ్వడి అవసరం

అంబాలా, మార్చి 10: భారత ప్రధాన మంత్రి పండిత్ నెహ్రూ ఈవేళ బహిరంగసభలో ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ, భారతదేశం అభివృద్ధి చెందవలంటే సుసంఘటితమైన సామాజిక వ్యవస్థ, సమష్టి కృషి ఈ రెండూ అవశ్యకమని అన్నారు.

"సామాజిక వ్యవస్థ అస్తవ్యస్తమైతే, వివాదం అనివార్యం. ప్రజల్లో పరస్పరవిశ్వాసము స్థిరంగా కృషిచేయడం ప్రధానమైనది" అని ఆయన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి భార్గవ్‌బాబుల్ కేయిస్టివ్వడమును ఆ దేశంవారు.

చైనాపై ఆంక్షలు విధించే సమస్య

రాయబారాలద్వారా శాంతియుత పరిష్కారం సాధ్యమని సమితి వర్గాల ఆశాభావం

లేక్‌సక్సెస్, మార్చి 10: రాయబారాల ద్వారా కొరియా వివాదాన్ని పరిష్కరించవచ్చుననే ఆశాభావంతో, చైనాపై కొత్త ఆంక్షలు విధించే విషయంలో ఐక్యరాజ్య సమితి త్వరపడి యెట్టి చర్యలు తీసుకోనసం లేదని తెలుస్తున్నది.

చైనాపై ఆంక్షలు విధించే విషయాన్ని పరిశీలించడానికి ఒక నెల క్రిందట నియుక్తమైన అదనపు చర్యల సంఘం కొలయాపన చేయడానికి ఆ ఆశాభావమే కారణమని యిక్కడి రాజకీయ వర్గాలవారు నెబుతున్నారు.

ఈ సంఘం ఇంతవరకు ఏమీ చేయలేదు. దీనిలో అమెరికా, బ్రిటన్‌లతో 12 సభ్య దేశాలు ఉన్నవి.

చైనాపై విధించడానికి అవకాశం ఉన్న ఆంక్షల పట్టికను ఆస్ట్రేలియా, టర్కీల ప్రతినిధులు తయారుచేసి, సూచనలందించారు ఆ సంఘానికి సమర్పించారు. ఆ పట్టికలో రాజకీయ సంబంధాలు విచ్ఛిన్నం చేసుకోనడము, ఆర్థిక ఆంక్షలు విధించడము కూడా ఉన్నవి.

అదనపు చర్యల సంఘం ఆ పత్రికాన్ని వెంటనే ఒక ఉపసంఘానికి పంపింది. ఆ ఉపసంఘంలో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, వెనిజూలాలు సభ్యదేశాలుగా ఉన్నవి. కాని, దానిని పరిశీలించి, ఏ తేదికి తమకు నివేదిక సమర్పించవలసినది అదనపు చర్యల సంఘం సూచించలేదు.

ఆంక్షలు విధించె విషయంలో సత్వరమే తగిన చర్యలు జరిపినట్లయితే, రాయబారాల ద్వారా కొరియా వివాదం పరిష్కరించుకొనడానికి చైనా అంగీకరించవచ్చునని అమెరికా వాదిస్తున్నది.

ఈ సమయంలో ఆంక్షలు విధిస్తే యుద్ధ విరమణకు, శాంతియుతి పరిష్కారానికి ఉన్న అవకాశాలన్నీ అంతరిస్తాయని బ్రిటన్ వాదిస్తున్నది. ఆక్షంలోని అధికసంఖ్యాక దేశాలు బ్రిటన్ వాదనను బలపరుస్తున్నవని కూడా తెలుస్తున్నది.

ఈలోగా, చైనా ప్రభుత్వంతో సంబంధాలు నెలకొల్పుకొనడానికి సమితి సుముఖత సభ్యుల సద్భావ రాయబారసంఘం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి.

వెనుకబడిన రాజ్యాలకు తక్షణ సాంకేతిక సహాయావశ్యకత

సాంటియాగో (చిలీ), మార్చి 10: ఐక్యరాజ్య సమితితాలూకు సాంఘికార్థిక వ్యవహార మండలి దక్షిణఅమెరికాలోని చిలీ రాజ్య ముఖ్యనగరమైన సాంటియాగోయందు సమావేశమై ఆర్థికంగా వెనుకబడియున్న రాజ్యాలకు పారిశ్రామిక ప్రవీణులసహాయము చాలా అవసరమనియు అట్టి సహాయముకొరకు సంటలో జరుపవలసినపని చాలా మందగమనముతో జరుగుచున్నదనియు యీ సమావేశమునకు విచ్చేసిన ప్రతినిధులు తమఆందోళన వెల్లడించిరి. పారిశ్రామికంగా చాలా అభివృద్ధిచెందిన రాజ్యాలప్రతినిధులు మట్లాడుచు ఆర్థికదుర్బలరాజ్యాల కొసంగవలసిన సాంకేతిక శాస్త్రనిపుణుల సహాయము విషయములో ఇంతవరకు జరిగినకృషి సంతృప్తికరముగానే యున్నదనిరి. కెనడాప్రతినిధియగు జాన్ కియర్లీగారును, బ్రిటిష్ప్రతినిధి కార్లీ స్మిత్తుగారును మాట్లాడుచు బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాల కూటములరిక్షణ తీసుకుచేయబడిన కొలంబోప్రణాళికను ఉదాహరణముగా చూపించిరి.

ఫిలిప్పయిన్సు ప్రతినిధి జోస్ ఇంగ్లిక్ మాట్లాడుచు గుర్బలార్థిక రాజ్యాల నుద్ధరించుటకు సోవియటురష్యా పక్షము చేరిన రాజ్యాలవారు తోడ్పడుటలేదని యింతవరకు తిదితర రాజ్యాలూ సంగడి సహాయము చాలా మందగతిలో నున్నదనియు నెప్పెరి.

అమెరికా ప్రతినిధి ఉపన్యసిస్తూ ప్రస్తుతము ముడిసరకులకు గిరాకీ ఎక్కువగానున్నదనియు అట్టి ముడిసరకులను ఎక్కువగా సంపంనెడి దేశాలు హెచ్చుధరలకు రవాణాచేసి గడించెడి ద్రవ్యముతో తమదేశముల లోని యంత్రపరిశ్రమలను వృద్ధిచేసికొనుటకు అవకాశం కలదని నెప్పెరి.

బ్రిటిష్ ప్రతినిధి కార్లీ స్మిత్తు యిట్లు నెప్పెను: మన ఆర్థికసమస్యలను పరిష్కరింపుకోవలెనంటే, ముడిసరకులను మనము ఎక్కువగా దగుంతి చేసికోవలెను. ముడిసరకులను ఉత్పత్తిచేసే దేశాలవారు తాము తక్కువ వార్తమనే నిష్పక్షపాతకర్తలేరు. ముడిసరకులు కూడా ముఖ్యావసరములైన వస్తువులే.

'రష్యా - పశ్చిమరాజ్యా దృక్పథాలను మేళవించడం సాధ్యంగా కన్పించదు'

సోవియట్ ప్రతినిధికి సమ్మతమయ్యేట్లు ఎజెండా సవరణ: ఫ్రెంచి ప్రతినిధి ప్రకటన

పారిస్, మార్చి 10: రష్యన్ ప్రతినిధిని సమాధాన పరచడానికి అమెరికా బ్రిటన్ ఫ్రాన్సు విదేశాంగ మంత్రుల ప్రతినిధులు తాము లోగడ ప్రతిపాదించిన చర్చనీయాంశ ప్రణాళికలోని మొదటి అంశం కొత్తపాఠం యిలా వుండి:- యూరప్‌లో అంతర్జాతీయ వైరస్యాలకు కారణంగావున్న వివిధ విషయాలను పరిశీలించి రష్యా, ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాలమధ్య శాశ్వతంగా సామరస్యం సాధించడానికి మార్గాలు ఆలోచించాలి; ఈ సందర్భంలో వీరు పరిశీలించవలసిన విషయాలేవనగా: దురాక్రమణ భయనివారణ; ఆయా దేశాలకు ఎంతెంత సాయుధ సైన్యాలు వున్నదీ పరిశీలించడం; ఈ దృష్టితో జర్మనీ సమస్యల పరిశీలన.

జర్మనీనుండి ఆక్రమణ సైన్యాలను ఉపసంహరించాలి అన్న అంశాన్ని కూడా చేర్చాలని రష్యా ప్రతినిధి మొదట అడిగారనీ, ఇదిలేప్పటికీ కోరిన తిక్కిన అంశాలన్నీ లేమ కొత్త పాఠంలో తాము చేర్చామనీ, ఆయన కోరిక ప్రకారంగా చేసిన సైన్యాల ఉపసంహరణ విషయమై అప్పుడే నిర్ణయం చేసేసినట్లు అవుతుంది గనక తాము ఆ ఒక్క అంశాన్ని వదలి పెట్టేశామనీ బ్రిటిష్ ప్రతినిధి ఎర్నెస్టు బేవిన్ అన్నాడు. ఉపసంహరణ విషయం నిర్ణయించ వలసింది మంత్రులేగాని తాము కాదు. కావలిస్తే మంత్రులే ఈ విషయాన్ని చర్చకు తీసుకొని పరిశీలిస్తారు. అదీగాక ఈ సమస్యతోపాటు ఒకేసారి దానితో ముడిపడివుంది అని కూడా ఆయన చెప్పాడు.

బ్రిటన్ కొత్త విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్‌తో సంప్రతింపడానికి పెకిన్ ఈవేళ లండన్ వెళ్తాడు; ఎల్లి మార్చి సోమవారంనాటి సమ

క్రీడారంగం

ఆసియా ఆటలలో ఇండియా ఘన విజయాలు

శనివారం 7 పోటీలలో గెలుపు

న్యూఢిల్లీ, మార్చి 10: భారత వ్యాయామ చరిత్రలో నేడు శనివారం సువర్ణదినమనుటలో సందేహంలేదు. ఆసియా ఆటలలో ఇండియా పాల్గొంటున్నదనియు, ఆసియా ఆటల పోటీల సందర్భమున నేడు జరిగిన 12 ఫైనల్ పోటీలలోను ఇండియా ఏడింటిలో గెలుపొందెను.

ఇండియాకు, ఇరాక్‌కు జరిగిన ఫుట్‌బాల్ పైనలులో ఇండియా 1-0 స్కోరుతో గెలుపొందెను. ఫిలిప్పీన్సుకు, ఇండియాకు జరిగిన బాస్కెట్‌బాల్ పోటీలో ఫిలిప్పీన్సు 86-88 పాయింట్లుతో గెలుపొందెను. ఇప్పుడు బాస్కెట్‌బాల్‌లో ఫిలిప్పీన్సుకు ప్రథమ స్థానము, జపాన్‌కు రెండవ స్థానము, ఇరానుకు మూడవ స్థానము, ఇండియాకు నాల్గవ స్థానము వచ్చినవి. డైవింగ్ (ఈత) పోటీలో ఇండియాకు ప్రథమ స్థానము, ద్వితీయ స్థానము, ఇరాక్‌కు తృతీయ స్థానము వచ్చినవి. 50 కి॥ లో మోటార్ల నడక పోటీలోను ఇండియాకు ప్రథమ స్థానము, ద్వితీయ స్థానము, జపాన్‌కు తృతీయ స్థానము వచ్చినవి. 400 మీటర్ల హర్డిల్సులోను జపాన్‌కు మొదటి స్థానము, ఇండియాకు రెండవ స్థానము, సింగపూర్‌కు మూడవ స్థానము వచ్చినవి. 4000 మీటర్ల సైక్లింగ్ జట్టు పోటీలలోను జపాన్‌కు మొదటి స్థానము, ఇండియాకు రెండవస్థానము వచ్చినవి. ఇనుపగుండు విసరుటలో ఇండియాకు మొదటి స్థానము జపాన్‌కు రెండవ స్థానము మూడవ స్థానము వచ్చినవి. 4 × 400 మీటర్ల రిలే పైనల్‌లో ఇండియాకు మొదటి స్థానము, జపాన్‌కు రెండవ స్థానము, ఫిలిప్పీన్సుకు మూడవ స్థానము వచ్చినవి. బల్లెం విసరు పోటీలో జపాన్‌కు ప్రథమ స్థానము, ఇండియాకు రెండవ స్థానము, ఇండోనీషియాకు మూడవ స్థానము వచ్చినవి. 800 మీటర్ల పరుగులోను ఇండియాకు ప్రథమ స్థానము, ద్వితీయ స్థానము, జపాన్‌కు తృతీయస్థానము లభించినవి. 200 మీటర్ల పరుగులో ఇండియాకు ప్రథమ స్థానము, ద్వితీయ స్థానము, జపాన్‌కు తృతీయ స్థానము లభించినవి. 5000 మీటర్ల పరుగులోను ఇరాక్‌కు ప్రథమ స్థానము, ఇండియాకు రెండవస్థానము జపాన్‌కు మూడవ స్థానము వచ్చినవి. బారు దుముకుటలో జపాన్‌కు ప్రథమ స్థానము, ఇండియాకు రెండవ స్థానము, జపాన్‌కే మూడవ స్థానము వచ్చినవి. స్త్రీల పోటీలలో ఇనుపగుండు విసరుటయందు జపాన్‌కు ప్రథమస్థానము, రెండవస్థానము, ఇండియాకు మూడవ స్థానము వచ్చినవి. 4 × 100 మీటర్ల రిలేయందు జపాన్‌కు ప్రథమ స్థానము. ఇండియాకు రెండవస్థానము, ఇండోనీషియాకు మూడవస్థానము లభించినవి. ఎత్తు దుముకుటలో జపాన్‌కు మొదటిస్థానము, రెండవ స్థానము, ఇండియాకు మూడవ స్థానము వచ్చినవి. 100 మీటర్ల పరుగులో జపాన్‌కు ప్రథమస్థానము, ఇండియాకు రెండవస్థానము వచ్చినవి. నేడు ఇండియా, వ్యక్తుల పోటీలలో 54 పాయింట్లు, జట్టుపోటీలలో 32 పాయింట్లు సంపాదించుకొనెను. జపాన్, వ్యక్తుల పోటీలలో 46, జట్టు పోటీలలో 84 పాయింట్లు సంపాదించుకొనెను. ఇప్పుడు జపాన్‌కు మొత్తంవ్యక్తులపోటీలలో 98, ఇండియా 86 పాయింట్లు వచ్చియున్నవి. రేపటితో ఆసియా ఆటలపోటీలు ముగియగలవు. ఛాంపియన్ షిప్ కొరకు యీరెండు దేశములు కొద్ది అవకాశమును కూడ జారవిడువకుండా ప్రయత్నించగలవు.

సైనానుండి ఆసియా ప్రథమ ఆటలపోటీలను వీక్షించుటకుగాను వచ్చిన ప్రతినిధి వర్గ నాయకుడు నేడు ఆసియా ఆటల సమాఖ్య అధ్యక్షుడు పాటియాలా మహారాజునకుఅరుణ పతాకమును సమర్పించెను.

మరథన్ పరుగు పోటీలో ఇండియా గెలుపు

న్యూఢిల్లీ, మార్చి 11: ఆసియా ప్రథమ ఆటల పోటీలో ఈరోజున మరథన్ పరుగు పోటీలో ఛోటాసింగు (ఇండియా) గెలుపొందాడు. ఛోటాసింగు మొత్తం దూరం 2 గంటల 42 నిమిషాల 58.6 సెకండ్లలో పరుగెత్తాడు. నిన్నటిదాకట్సునో (జపాన్, ద్వితీయ స్థానాన్ని, నూరత్ సింగ (ఇండియా) తృతీయ స్థానాన్ని ఆక్రమించుకున్నారు.

నేటి 'ఫోలో' వంతెనలో భారతీయ జట్టు సింగపూర్ జట్టును ఓడించినది. భారత జట్టు 6 గోలులు తీసుకొన్నది. సింగపూర్ జట్టు నాలుగు గోలులు తీసుకొన్నది.

హైద్రాబాద్ బాడ్మింటన్ టూర్నమెంటు

హైద్రాబాద్, మార్చి 10: హైద్రాబాద్ సెంట్రల్ బాడ్మింటన్ సంఘంవారు నడుపుతున్న బాడ్మింటన్ టూర్నమెంటు డబుల్సు ఫైనల్సులో నేటి మధ్యాహ్నం పిచ్చయ్య, వీరాస్వామి చెట్టియార్‌లు, (మద్రాసు), దస్తగిర్, సలీంలను ఓడించిరి. ఉదయమున యీరెండు సెమీఫైనల్ ఆటలు నిర్ణయించబడినవి. రేగురు జట్టుపోటీలో హైద్రాబాద్ వై. ఎం. సి. ఎ. జట్టు, రైల్వే రిక్రియేషన్ క్లబ్బు జట్టును ఓడించెను. డబుల్సులో రామారావుజట్టు అహమ్మద్ ఖాన్ కయూంలను ఓడించిరి. దస్తగిర్, సలీంలు బషీర్ బహదూర్‌లను ఓడించిరి.

ఏలూరు బిలియర్డ్సు టూర్నమెంటు

ఏలూరు, మార్చి 8: ఇక్కడ జరుగుతున్న ఎం. ఎస్. పి. ఆర్. బిలియర్డ్సు టూర్నమెంటులో మరికొన్ని ఫలితము లిట్లున్నవి: వి. ఆర్. ఫ్రీరీ, వి. సీతారామారావును 920-269 స్కోరుతోను; టి. హయగ్రీవరావు 605-339 స్కోరుతోను; ఎం. వి. శాస్త్రి, సి. డి. పాను 447 స్కోరుతోను ఓడించిరి. వి. ఎస్. చారికి వి. ఎ. ఎస్. రావుపై వాకోవర్ లభించెను. సెమీ ఫైనల్సులో వి. ఆర్. ఫ్రీర్, పి. వెంకట్రాం అనువారు.

దేశీయ కళాశాల విద్యార్థుల సమ్మె

సమాధాన ప్రయత్నాలు

మదరాసు, మార్చి 10: దేశీయ వైద్య కళాశాల విద్యార్థుల సమ్మె జరుగుచున్నదే వున్నది గాని, సమాధానము కుదుర్చుటకు ప్రయత్నములు జరుగుచున్నట్లు తెలియుచున్నది. జి. సి. ఐ. యం. పరీక్షలు ఎప్పుడు జరిగేది ఇంకనూ ప్రకటించలేదు. విద్యార్థులు హాస్టల్లోనే వుంటున్నారు. సమ్మె చేయుచున్న విద్యార్థుల తరఫున కారుణ్య చరణ సంఘమువారు విద్యార్థులను హెచ్చరించుచు మార్చి 7 వ తేదీన ప్రభుత్వమువారు చేసిన ప్రకటనకు సమాధానము ఇస్తూచు విద్యార్థుల కోర్కెలను సానుభూతితో పరిశీలనచేయు నిమిత్తమే ఈసత్యాగ్రహం ఉద్దేశించబడెనని తెలిపిరి.

విద్యార్థుల సత్యాగ్రహం

ప్రభుత్వ దేశీయ వైద్యకళాశాల విద్యార్థులు సత్యాగ్రహం మాని కాలేజీలో చేరకుంటే కాలేజీ మూసేస్తామని ప్రభుత్వం 7 వ తేదీ ప్రకటించినా కూడా 192 మంది విద్యార్థులు గత 26 వ తేదీ ప్రారంభించిన సమ్మె కొనసాగించుచునే యున్నారు. హాస్టలు ఖాళీచేయమని, తరగతులకు రాకున్న ఏప్రిలు 7 జరుగు పరీక్షకు హాజరుకానివ్వమని ప్రిన్సిపాలుగారు నోటీసు ప్రకటించిరి. ఒక విద్యార్థి మాత్రం పరీక్షకు హాజరగుటకు అనుమతి కోరినట్లు తెలియుచున్నది.

ఇనాం ఎస్టేట్ల స్వాధీనం

మదరాసు, మార్చి 10: జమీందారీల రద్దు చట్టము క్రింద గత జనవరితో జమీందారీ ఎస్టేట్లను స్వాధీనము చేసుకొనుట పూర్తి అయినందున ఈ సంవత్సరము ఏప్రిల్ నెలాఖరులోగ ఇనాం ఎస్టేట్లను వశపరచుకొనుటకు ప్రభుత్వమువారు ఏర్పాట్లు చేయుచున్నారు.

జమీందారీల రద్దు చట్టము క్రింద ప్రభుత్వము 1936 సంవత్సరపు ఈనాములు కాని ఈనాం ఎస్టేట్లను వశపరచుకొనవచ్చును.

ప్లానింగ్ కమిషన్

మదరాసు, మార్చి 10: ప్లానింగు కమిషన్ వారి శిఫార్సులను అమలు జరుపుటకు మదరాసు ప్రభుత్వ యంత్రాంగము, ఏర్పాట్లు గురించి తెలుసుకొనుటకు ప్లానింగ్ కమిషన్ తరఫున బొంబాయి ప్రభుత్వ పూర్వపు కార్యదర్శి శ్రీ ఎ. డి. గోర్వాలా వచ్చే వారము మదరాసు వస్తారు. మార్చి 12 వ తేదీకి వచ్చి వారు ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో సంప్రదించెదరు.

ధర్మాదాయముల లెక్కల తనిఖీ

మదరాసు, మార్చి 10: ధర్మాదాయముల లెక్కల తనిఖీకి ప్రస్తుతపు ప్రయోజనాలు ఆడిటు స్థానే డిపార్టుమెంటు క్రిందనే తనిఖీ నిమిత్తము నేడు ద్రవ్యవ్యవస్థను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

శ్రీ బి. యస్. మూర్తి ప్రశ్నకు నేడు అసెంబ్లీలో సమాధానమిచ్చుచు శ్రీ గోపాలరెడ్డిగారు 1950 జిల్లాబుకు వరకు ఆడిటు నిధిలోరు 10,62,263 లు నిల్వ యున్నదనీ, ఈ మొత్తము డిపార్టుమెంటు ఆడిటుశాఖలో జీతములు, బత్తాలు, ప్రావిడెంటు ఫండ్ల చెల్లింపుకు ఉద్దేశించ బడినదనీ తెలిపిరి. ఇటీవల చేయబడిన ధర్మాదాయముల చట్టము అమలులోనికి వచ్చినతరువాత డిపార్టుమెంటు ఆడిటు అనులులోనికి వస్తుందని కూడ తెలిపిరి.

దూర ప్రాచ్యములో జీవన పరిస్థితులు

రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు హెచ్. డి. రాజాగారి ప్రసంగం

మదరాసు, మార్చి 11: దూరప్రాచ్య దేశ పర్యటన ముగించుకొని తిరిగివచ్చిన ఆలిండియా రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ హెచ్. డి. రాజా గౌరవార్థం నిన్న సాయంత్రం "ఉడ్ లాండ్స్" లో అల్పాహార విందు జరిగెను. శ్రీ యస్. రామనాథం అధ్యక్షులకి స్వాగత మిచ్చిరి. ఈ సందర్భమున శ్రీ ఖాసా సుబ్బారావు ప్రసంగించుచు ప్రజాస్వామ్యము సురక్షితముగ వుండవలెనన్న అధికారములోవున్న ప్రభుత్వమునకు ప్రజలకోర్కెలను తీర్చనిఎడల పడిపోతామనే భీతిలో వుంచగల ప్రతిపక్షము వుండవలెననీ, రిపబ్లికన్ పార్టీ అధికారములోనికి వచ్చిన నిజమైన ప్రజాస్వామ్య స్థాపనకు కృషి చేయగలదని ఆశించుచున్నాననిరి.

బలమైన ప్రతిపక్షముయొక్క ఆవశ్యకత గురించి శ్రీ యన్. యస్. వరదాచారి, శ్రీ వి. వి. రామక్ మాట్లాడిరి.

శ్రీ హెచ్. డి. రాజా దూరప్రాచ్య దేశములలో తను అనుభవములను గురించి తెలుపుచు సింహళము తనింతో తిండితో సుఖముగ వున్నదనిరి. ఆస్ట్రేలియాలో జీవన ప్రమాణము చాల ఉన్నత స్థాయిలో వున్నది. అక్కడ కార్మిక సంఘములు సంఘటితముగ వుండి సమ్మెలు తక్కువగ యున్నవి. న్యూజీలాండ్‌లో మరొక కామన్‌వెల్తు దేశమని చూడవలసినరీతిగ చూడకపోయినా ప్రజలు చాల మంచివారు. మలయాలో భారతీయులద్దికి దుర్భరముగ యున్నదినిరి.

శ్రీ హరిరావును 589-255 స్కోరుతోను ఓడించిరి. పి. వెంకట్రాం, వి. రాధాకృష్ణయ్యను 566-345 స్కోరుతోను; పి. వెంకట్రాం, ఎం. ఎస్. ప్రకాశరావును 551-329 స్కోరుతోను; హెచ్. ఎ. పియర్సు, టి. హయగ్రీవరావును 605-339 స్కోరుతోను; ఎం. వి. శాస్త్రి, సి. డి. పాను 447 స్కోరుతోను ఓడించిరి. వి. ఎస్. చారికి వి. ఎ. ఎస్. రావుపై వాకోవర్ లభించెను. సెమీ ఫైనల్సులో వి. ఆర్. ఫ్రీర్, పి. వెంకట్రాం అనువారు.

ఉద్యోగాల్లో ప్రమోషన్లు

అసెంబ్లీలో ప్రశ్నలకు గోపాలరెడ్డిగారి జవాబు

మదరాసు, మార్చి 10: ఉద్యోగములలో సెలెక్షన్ గ్రేడువారి విషయములో ప్రమోషన్లు అర్హత సామర్థ్యములబట్టేనా, ఇతర ఉద్యోగములలో సీనియారిటీబట్టేనా ప్రమోషనులుచేయుచున్నారనియు అర్హత, సామర్థ్యము సమానమునివున్న వారి విషయములో సీనియారిటినికూడ గమనించెదరని శ్రీ గోపాలరెడ్డి నేడు అసెంబ్లీలో ఒక సభ్యునికి తెలిపిరి.

శ్రీ నాగప్ప: హరిజనులకుపైన అంపీలు లేనందున ప్రమోషనులకు కష్టముగ వున్నందున ప్రమోషనులకుకూడ కమ్యూనల్ జి. ఒ. వర్తింప చేయుదురా?

శ్రీ గోపాలరెడ్డి: ఉద్యోగములో చేర్చుకొనుటకు జి. ఒ. అమలు జరుపవచ్చునుగాని ప్రమోషనులకు కూడ అమలుజరుప వీలులేదు. ఆ మాటకువస్తే యెవరికీ అంపీలేదు. ఈ విషయములో సభ్యుని అభిప్రాయమును నేను అంగీకరించను.

ప్ర: ప్రమోషన్లు తనిఖీ నివేదికలు రహస్య నివేదికలను చూచి చేయుదురా?

స: ప్రమోషన్ చేయుటకు రహస్య నివేదికలను తప్పక చూచెదరు.

ప్ర: రహస్య నివేదిక తయారు చేయుటలో అన్యాయము జరిగిందనుకొనే ఉద్యోగులకు మోక్షమేమైనా వున్నదా?

స: ప్రభుత్వమునకు అప్పీలు చేసుకొనవచ్చును.

ప్రమోషను చేయునప్పుడు ఒక్క ఉద్యోగి అభిప్రాయము నేగాక కొన్ని సంవత్సరముల రికార్డులను, కొంతమంది ఉద్యోగుల అభిప్రాయములను గమనించెదరనికూడ మంత్రిగారు తెలిపిరి.

ట్రయినింగ్ కోర్సు

మదరాసు, మార్చి 10: అర్థికమంత్రి శ్రీగోపాలరెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ నాగప్ప ప్రశ్నకు సమాధాన మిచ్చుచూ, వర్తమాన సంవత్సరములో సెకండరీ, హాయర్ గ్రేడు ట్రయినింగ్ కోర్సులకు 57,959 దరఖాస్తులు చేరినవనియు, అందులో 8,991 హరిజనులనుండి వచ్చినవనీ దరఖాస్తులనుండి మొత్తము 17,651 మందిని సెలెక్టు చేసిరనీ అందులో హరిజనులు 3,421 మంది వున్నారనీ తెలిపిరి.

శ్రీ నాగప్ప 8 వేల మంది దరఖాస్తు చేయగ 5 వేల దరఖాస్తులను ఎందుకు నిరాకరించిందీ తెలుప గోరగా తగిన అర్హతలు లేకపోవుట వలన నిరాకరించి వుంటారని శ్రీ గోపాలరెడ్డిగారు సమాధాన మిచ్చిరి.

తాత్కాలిక ఉద్యోగముల భయం

మదరాసు, మార్చి 10: మామూలుగ మినిస్టీరియల్ సర్వీసు పరీక్షలకు నిర్వహించిన రుసుము తాత్కాలిక ఉద్యోగులకు కూడ నిర్వహించి రనియు, అందుమీద ప్రభుత్వమునకు కొన్ని విన్నపములు చేరినవనీ వానిని పరిశీలించి ప్రభుత్వము ఈసందర్భమున జారీ చేసిన జి. ఒ. నెం 144 లో ఇచ్చిన వసతులకు మించి సౌకర్యములు ఇచ్చుటకు వీలు పడదని శ్రీగోపాలరెడ్డి నేడు అసెంబ్లీలో ఒక సభ్యునికి తెలిపిరి.

రాష్ట్రసహకార ఉద్యమం

పరిశీలనకు బుర్రా వెంకటప్పయ్య గారి రాక

మదరాసు, మార్చి 10: రిజర్వుబాంకు ఎగ్జిక్యూటివు డైరెక్టరు శ్రీబుర్రా వెంకటప్పయ్య ఐ.సి.యస్ మదరాసువచ్చిరి. వీరు నగరములో వుండగ ప్రొవిన్షియల్ కోఆపరేటివు బ్యాంకు, భూమితనఖా బ్యాంకు రాష్ట్రీయచేనేత సహకార సంఘము మొదలయిన సహకార వ్యవస్థలను చూచెదరు. అదీగాక వీరు సహకార ఉద్యమము ఎట్లు జరుగుచున్నదీ చూచుటకు సేలం జిల్లాకు కూడ వెళ్లి వచ్చెదరు.

ప్రస్తుతము ఈరాష్ట్రములో పర్యటించుచున్న పిలిప్పైయినుల కోఆపరేటివు డైరెక్టరు జి. కొప్పా కూడ నగరములోని సహకార వ్యవస్థలను దర్శించెదరు.

కీ॥ శే॥ డా॥ సి. ఆర్. రెడ్డిగారు

పెరంబూరులో శ్రీ వెంకటరమణ తెలుగు హయ్యరు ఎలిమెంటరీ స్కూలునందు పి. వి. రంగయ్యగారి అధ్యక్షతను ఆంధ్ర సంఘం వారు సభచేసి కీ॥ శే॥ డా॥ సి. ఆర్. రెడ్డిగారి భాషా విద్యాసేవను కొనియాడుచు, వారి మరణమునకు విచారం తెల్పుచు తీర్మానించిరి. విద్వాన్ రామలింగశాస్త్రి, శేషాంకమూర్తి, వెంకటేశ్వర చౌదరి, ఎన్. వి. రంగాచార్లుగారు ప్రసంగించిరి.

ఢిల్లీకి గవర్నర్ ప్రయాణం

మద్రాసు, మార్చి 10: మద్రాసు గవర్నర్ భవనగర్ మహారాజా యీ నెల 15 వ తేదీన ఢిల్లీ వెడుతున్నారు. ఢిల్లీలో కొద్ది రోజులు గడిపి, హైదరాబాద్, బొంబాయి, భావనగరులను సందర్శించి, యీ నెల 27 కు తిరిగి వచ్చెదరు. గవర్నర్ గారి వెంట వారి కార్యదర్శి సి. యస్. రెడ్డి, అంగరక్షకుడు కరుణాకర మీనన్ గారలు వెడుతున్నారు.

మద్రాసు జంతుప్రదర్శన శాలకు 'పులిపిల్ల' బహుమానం

మద్రాసు, మార్చి 10: మార్కాపురం తాలూకా బొమ్మనపల్లి గ్రామ మునసబు యస్. కె. మనోహర ప్రసాద్ గారు, తాను నల్లమల కొండలలో పట్టినమూడు నెలల పులిపిల్లను, మద్రాసు జంతుప్రదర్శనశాలకు బహూకరించిరి. ఈ బహుమానము కార్పొరేషనువారు కృతజ్ఞతా పూర్వకముగా స్వీకరించి, పులిపిల్లను తెచ్చుటకు మనుష్యులను పంపుచున్నారు.

ఇంగ్లాండు నుండి సరుకు దిగుమతికి 1950 జనవరి నుండి జారీకు సంబంధించిన లైసెన్సుల గడువును పెంచు విషయము ఆలోచనలో వున్నట్లు ఆంధ్ర వాణిజ్య మండలికి దిగుమతుల కంట్రోలరు తెలిపిరి.

విజయవాడ నూపరిం టెండింగ్ ఇంజనీరు శ్రీ పి. జి. రామక్ నాయర్‌కు 3 నెలలు జైలు శిక్ష విధించబడినది.

ఆంధ్రకాంగ్రెసు అధ్యక్ష పోటీకి అభ్యర్థి నిర్ణయం

ప్రకాశంగారి అభిప్రాయం

మదరాసు, మార్చి 10: "ఆంధ్రకాంగ్రెసు అధ్యక్ష పదవికి పోటీ సందర్భమున మా వైఖరి నిర్ణయించేందుకు మిత్రులతో ఇంకా సంప్రదింపులు జరుపుచున్నాను. సంప్రదింపులు ఇంకా పూర్తికాలేదు. అయినంటనే పత్రికాముఖంలోనూ వైఖరి చెప్పగలను." రంగా-సంజీవ రెడ్డిగారలు అభ్యర్థులుగా ప్రచారం ప్రారంభమైనందున ప్రకాశం వర్గ వైఖరి ఏమని ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించి అడుగగా శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు పై విధముగా సమాధానమిచ్చిరి.

బహుశః 14 వ తేదీ మెయిలులో బయలుదేరి తూర్పు గోదావరి సంచారము వెళ్లగలనని.

ప్రకాశంగారు దెనుకొనూరునుంచి వచ్చిన అనంతరం ఆంధ్రకాంగ్రెసు అధ్యక్ష పదవికి అభ్యర్థిని నిర్ణయించు సందర్భమున మిత్రులతో సంప్రదింపులు జరుపుచున్నారు. ఆర్. వంకటరెడ్డి, క్రొవ్విడి లింగరాజు, అయ్యదేవర కాళేశ్వరరావు, తెన్నేటి చలపతిరావు, కడప కోటిరెడ్డి, గోదావరిజిల్లాల ప్రతినిధులు పంతులుగారితో సంప్రదింపులు జరుపుచున్నారు.

ప్రకాశంవర్గ నాయకులొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో ఇటుల తెలిపిరి:—"రంగాగారిని ఈ సారి నిలవ వలదని చెప్పవలసినదిగా తమ వారితో ప్రకాశంగారు తెలిపినారు. కృష్ణా, గోదావరి, విశాఖజిల్లాల్లో రంగాగారు ఈ మధ్యన సంచారం జేశ్శారు రంగాగారికి ఈ సంగతిని ప్రకాశంగారి అనుచరులు స్పష్టంగా చెప్పినారు. కళావేంకటరావు బహిరంగ శత్రుత్వం పూనినారు గనుక బాధలేదు. రంగాగారు మిత్రరూపమైన శత్రువుగా పంతులు గారియెడ వర్తిస్తున్నారు. అందువల్ల ఈసారి పంతులుగారు రంగాగారిని ఎంతమాత్రము బలపరచరాదని మేమంతా కోరినాము. వారు అంగీకరించినారు. ఇక వారి అభ్యర్థి ఎవరన్నదే చర్చిస్తున్నాము."

రాయలసీమ ఐక్యనినాదం

రాయలసీమ నాయకులొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో రాయలసీమ ఐక్యనినాదమునుగూర్చి ఇటుల చెప్పిరి:—

"ఇప్పుడు రాయలసీమ ఐక్యమనే బయలు చేరదీసిన నినాదం వట్టిబూటకం. ఎప్పుడు పదవులువస్తే అప్పుడు పల్లకీ ఎక్కగోరేవారి నినాదాన్ని లేవదీసెదరు. వెనక మంత్రిపదవులకోసం రాయలసీమ శాసనసభ్యులు ఐక్యకావాలన్నారు. అది తీరిపోయినది. ఇప్పుడు ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షుపదవి అనేది వచ్చేసరికి మళ్ళీ ఈ నినాదాన్ని వినిపిస్తున్నారు. ఈ పని అయ్యేసరికి ఇది చల్లబడుతుంది. రాయలసీమలో ఐక్యమనేది ఎవరి పదవుల కోసం వారు ప్రారంభిస్తే ప్రజలు హర్షించరు. స్వార్థయుతంగా ప్రారంభమైన నినాదాలు ప్రజలకు మేలుచేయకపోగా ఎంతో అనర్థాన్ని తూర్పుగలవు. ఈ నినాదానికి ఎవ్వరూ మోసపోరు."

రంగావజ్ఝల నాయకులొకరు ఇటుల తెలిపిరి:—"మెజారిటీ నాయకులు రంగాగారిపై చర్య తీసుకొన్నందున రంగాగారు ఆత్మరక్షణార్థం అధ్యక్షులు నిలచి తమ ప్రతిష్ఠను నిలుపుకోవాలని చూస్తున్నారు. పదవీ వ్యామోహంగాక ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులుగా తమని పదభ్రష్టులు చేసిన వర్కింగుకమిటీవారి వర్యవ అన్యాయమని తమ గెలుపువల్ల ఋజువు చేయదలచినారు. చివరకు ప్రకాశంగారు మా వర్గానికే ఓటు చేయగలరు."

గుంటూరు కోర్టులో దావా

పున్నయ్యగారు పాటిల్ గారిపై గుంటూరు జిల్లాకోర్టులో ప్రతినిధుల ఎన్నికలు జరుపకుండగా ఇంజంక్షనుకు వేసిన దావా మార్చి 22 వ తేదీకి వాయిదాపడినట్లు మద్రాసుకు వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది.

రంగాగారికి ఇద్దరు గుంటూరు శాసనసభ్యుల సూచన

చెన్నపట్నం, మార్చి 10: "రంగాగారు గుంటూరుజిల్లాలో వారిఇష్టంవచ్చిన ఏఒక్క ప్రాంతములోగాని సవ్యముగా పంచాయతీ ఎన్నికలు, ప్రతినిధుల ఎన్నికలు జరిపించి గెలువగల్గినచో మేము అజ్ఞాత వాసములోనికి పోవుటకు సిద్ధముగా ఉన్నాము" అని మంతెన వంకటరాజు, మేదూరి నాగేశ్వరరావుగారలు ఒక ప్రకటనలో తెలుపుతున్నారు.

వారిప్రకటనలో ఇటుల తెలుపుచున్నారు: "రంగాగారి ప్రకటనలు చూచిన ఆయనయే ధర్మమూర్తి అనియు, ఇతరులు వక్రమార్గము నవలంబించువారనియు దొంతి కమవుతూ ఉండును. రంగావజ్ఝంవారుగుంటూరుజిల్లాలో ఓటర్ల జాబితాలు మార్చడమూ, చేరినవారి పేర్లు మాయంచేయడమూ, ఓటర్ల లిస్టులు ఇవ్వకపోవడమూ ప్రతిమనిషికి తెలిసియే ఉన్నవి. అంతఅన్యాయానికి వారు పాల్పడినా ఎన్నికలలో మేము పాల్గొంటామంటేగూడా ఓటర్ల జాబితాలన్నా ఇవ్వలేదు. ఈఅన్యాయాన్నిగుర్తించి పాటిల్ గారు, కాంగ్రెస్ అధ్యక్షులూ న్యాయం జరగాలన్నారు. రాష్ట్ర ఎన్నికల న్యాయస్థానం ఎగుటు దాదాపు 300 దావాలు మేము పంచాయతీ ఎన్నికల్లో వేసిఉన్నాము. ఆ ట్రిబ్యునల్ నిష్పక్షంగా పనిచేయవలెనని మా ఆశే. గాని వారేసంగతే ఎత్తుకోకుండా రంగాగారు ఆకట్టినట్లు మేము అనుకోవలసివస్తోంది. అట్లుకానిచో వాగుగూడా త్వరగా సాటి పరిష్కారానికి తోడ్పడుదురుగాక."

మద్యనిషేధ చట్ట ఉల్లంఘనలు: శిక్షలు

జగ్గయ్యపేట, మార్చి 7: స్థానిక మేజస్ట్రేటు కోర్టులో మద్యనిషేధ శాఖవారు పెట్టిన కేసుల సందర్భములో వర్కందపు శాయిరెడ్డి, ఆర్. సూర్యనారాయణలకు రు 50/-చొ॥, నంజనంద్రయ్య, మల్లెల నాంచారయ్య, షేక్ పుద్దంసా॥ చొలమయ్యలకు రు 25/-చొప్పున, యేసుపో గురవయ్యకు రు 10/-చొప్పున మద్యనిషేధపుచట్ట ఉల్లంఘనకు జరిమానాలు వేశారు.

పాకిస్తాన్‌లో కుట్ర

పశ్చిమపంజాబ్‌లోని ప్రజలకు ఆశ్చర్యం

లాహోరు, మార్చి 10: పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర జరిగిన దంటూ ప్రధాని లియాకత్ అలీఖాన్ నిన్న చేసిన ప్రకటన ఇక్కడి చాలమందికి ఆశ్చర్యము కలిగించినదని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆ కుట్రతో ఎవరికి సంబంధమున్నది, ఏ విధంగా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వారు ప్రయత్నించినది వివరించడానికిలియాకత్ అలీ నిరాకరించాడు. అందువల్ల దానికి సంబంధించిన వివరాలు తెలుసుకోవాలనే ఆసక్తి చాల ఎక్కువగా ఉన్నది.

"పాకిస్తాన్ టైమ్సు" తప్ప తతిమ్మా లాహోర్ పత్రికలన్నీ ప్రధానమంత్రి ప్రకటనను ప్రత్యేక అనుబంధ సంచికలలో ప్రచురించినవి.

లియాకత్ అలీఖాన్ గౌరవార్థం జరిగిన విందులో పత్రికా విలేఖరులు వేసిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పడానికి నిరాకరించారు.

ఎక్కువ భక్తి విశ్వాసాలతో, విశేషమైన ప్రతిభతో పాకిస్తాన్‌ను సేవించిన మేజర్ జనరల్ అక్బర్ ఖాన్ అరెస్టు చేయబడడం ఇక్కడివారికి చాల ఆశ్చర్యకరంగా ఉన్నది.

పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులు, ప్రముఖ ముస్లింలీగు నాయకులు అయిన బేగంషానవాజ్ ఇలాప్రకటించారు:-

"జీవితకాలం అంతా భక్తితో సేవించిన పాకిస్తాన్‌కు విరుద్ధంగా నాకుమార్తె బేగం అక్బర్ ఖాన్, ఆమెభర్త మేజర్ జనరల్ అక్బర్ ఖాన్ కుట్రచేశారని నేను విశ్వసించలేను. ఎప్పటికైనా దీనిలో నిజానిజాలు తెలియకపోవు."

రావోయే ఎన్నికలలో ఆమె ముస్లింలీగు అభ్యర్థిని గా పోటీచేయవలసి ఉన్నది. కాని, ఆపోటీనుండికూడా ఉపసంహరించుకున్నట్లు ఆమె ప్రకటించారు.

లియాకత్ అలీ

కరాచి, మార్చి 10: పశ్చిమ పంజాబ్‌లో 22 రోజులపాటు పర్యటించి పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ నేడు కరాచికి తిరిగి వచ్చారు. పాకిస్తాన్ ప్రభుత్వంపై కుట్రజరిగినట్లు నిన్న లాహోరులో చేసిన ప్రకటనను వివరించడానికి ఆయన నిరాకరించారు.

హింసాత్మకమైన పద్ధతులు అవలంబించి, కల్లోలం రేకెత్తించడానికి, సాయుధబలాలను తమపక్షంలో చేర్చుకొనడానికి కుట్రదారులు ప్రయత్నించారని ఆయన ప్రకటించారు.

నూతన అసెంబ్లీ భవనం

మదరాసు, మార్చి 10: మూంటురోడ్ ప్రభుత్వ ఎస్టేటులో నూతన అసెంబ్లీ భవన నిర్మాణము ఆగస్టు నెలకు పూర్తి అవుతుందని అనుకుంటున్నారు. ఇందుకు రు 7 లక్షలు అంచనా వేయబడెను.

నూతన అసెంబ్లీ భవనములో 380 మంది సభ్యులకు 60 పత్రికా ప్రతినిధులకు ఏర్పాట్లు వుండును. ప్రతి సభ్యునికి శబ్దవిస్తరణ యంత్రము అమర్చెదరు. ముఖ్య మంత్రికిప్పు ఇతర మంత్రులకు విడివిడిగ గదులు గవర్నరు మంత్రులకు విడిగ ప్రవేశ ద్వారములు వుండగలవు. గవర్నరు గ్యాలరీలో అంగరక్షకులకుకూడ ఏర్పాట్లు వుంటవి.

అరియకుడి రామానుజయ్యంగారికి శుభాకాంక్షలు

మద్రాసు, మార్చి 10: 61-వ జన్మదినోత్సవ సందర్భంలో విద్వాన్ అరియకుడి రామానుజయ్యంగారకు శుభాశంసనలను తెలిపేనిమిత్తమై జగన్నాథ భక్తజన సభ సభ్యులు నేడు సాయంత్రం ఎగ్మూరులో ఒక సభ యేర్పాటు చేశారు. టి. టి. కృష్ణమాచారిగారు అధ్యక్షత వహించారు.

కర్నాటక సంగీత రంగంలో అరియకుడి వారిని కొదమ మించగల నాయకుడు మరిలేడనీ, సంప్రదాయాల పట్ల ఆయన బహుపక్షపాతి అనీ పలువురు ప్రసంగించి ఆయన శేషుషీ విశేషాలను ఉగ్గడించారు. పాటకచ్చేరీల విషయంలో వినోదాల పన్ను లేకుండా చేయవలసిందిగా అధ్యక్షులు ప్రభుత్వానికి సూచించారు.

సావిత్రీ గణేశన్ సతి పాటకచ్చేరీతో సభ ముగిసింది.

పోలీసు ఉద్యోగుల తప్పుడు వాజ్మూలం

మదరాసు, మార్చి 9: ఎం. గోవిందను, దామోదరను, అను యిరువురు నిర్బంధితుల తరఫున హైకోర్టు న్యా॥ పి. సత్యనారాయణరావు

"పాలుడ్రిన్ పుణ్యమా అని మా గ్రామాలకు ఇక ఎన్నడూ మలేరియా భీతిలేదు.

మలేరియాతో బాధపడుతున్నప్పుడు మీరురోజుకు ఒక 'పాలుడ్రిన్' సేవిస్తే, 3 రోజులలో స్వస్థులౌతారు. మలేరియానుంచి కోలుకున్న మీదట బారానికి ఒక 'పాలుడ్రిన్' సేవిస్తే మీకు తిరిగి మలేరియా సోకదు. ఈ విషయం మా గ్రామంలో అందరికీ-పసిపిల్లలకు కూడ తెలుసును. నేను పోస్టుమాస్టరును గనుక నేనంటున్నది యిదార్థమని వారు తెలుసును."

రోజుకు ఒక 'పాలుడ్రిన్' బిళ్ళచొప్పున (భోజనానంతరం నుంచి నీటితో) 3 రోజులు సేవిస్తే, సాధారణంగా మలేరియా మాయమౌతుంది. వారానికి ఒక బిళ్ళచొప్పున సేవిస్తే ఇదివరకు ఒకసారి జబ్బుపడినవారికి మళ్లీ మలేరియా పోకడు. 'పాలుడ్రిన్'ను సేవించిన అనంతరం వికటించదు. దానిని యువకులు, వృద్ధులు, గర్భిణీస్త్రీలు కూడా ప్రమాదం లేదనే సంపూర్ణవిశ్వాసంతో సేవించవచ్చు. ఒక బిళ్ళ వెల 1 అణా మాత్రమే. 'పాలుడ్రిన్' 8 బిళ్ళలచొప్పున గల ఒక స్ట్రిప్ 8 అణాలకు లభిస్తుంది.

పాలుడ్రిన్

మలేరియా నివారణకు అద్భుతౌషధం

శ్రేష్ఠతకు చిహ్నం

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.

కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్, న్యూఢిల్లీ, కాన్పూర్.

ICI 2-76

కమీదట సున్నితమైనటువంటియు శుభ్రమైనటువంటియునైన క్షవరమునకు ఎల్లప్పుడు అత్యుత్తమమైన "జెనిత్" బ్లేడు నే వాడుడు



డబ్బుపెట్టి కొనేటంగుకు ఇంతకంటె మంచిది వేరేదియు లేదు

6 అణాలకు 5 బ్లేడ్లు

తయారుచేయువారు:

హింద్ రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి-1.

[redacted] ప్రతినిధి:

[redacted] 37, 21/108, [redacted] బజార్, బుకింగ్ హాంపేట, విజయవాడ 2.

ఇండియన్ కాఫీ బోర్డు

1951 మార్చి - ఫూల్ వేలములు

మంగుళూరులో 1951 మార్చి 27 వ తేదీ మంగళవారం జరుగునని ప్రకటింపబడిన ఫూల్ కాఫీ వేలము 1951 మార్చి 29 వ తేదీ గురువారంనాడు జరుగును.

బెంగుళూరు, 9-3-1951.

సి. ఐ. మాఛియా, చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?

వెలకోజుల క్రిందట మీ పెరా కన్సైడ్ టూత్ పేస్టు వాడు క్రమప్రారంభించాను. అది నాకెంతో బాగుంది. ఇది వరకు నాపళ్లు గారెక్కి వుండేవి. కాని, మీ టూత్ పేస్టును వాడుతున్నప్పటి నుంచీ ఆ విషయాలవలె మెరుస్తున్నవి.

నోటిని పరిమళభరిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది

అమ్లాలను విరిచివేసి మీ ఇగుళ్లను సంరక్షిస్తుంది

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మొనర్చుతుంది

సామాన్యమైన వాటికన్న విన్నమైన టూత్ పేస్టు కావలసినదో, మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టును వాడండి, దంతాలను ధవళతర మొనర్చే శక్తిగల పెరాక్సైడు ఈ పెక్లీన్స్‌లో మాత్రమే వున్నది. ఇది విశిష్టమైన సూత్రప్రకారం తయారైనది గనుక, నోటిలోని అదనపు ఆమ్లాలను విరిచివేయడం మూలంగా దంతక్షయాన్ని అరికట్టడానికి, దంతశోభను మసుగుపరిచే మరకలను తొలగించడానికి, దంతాలను ముత్యాలవలె మెరిసే మెదగు పెట్టడానికిరమ్యమైన పెప్పర్ మింట్ రుచితో శ్వాసను పరిమళభరిత మొనర్చి, లక్షణం కలిగించడానికి ఇది తోడ్పడుతుంది.

నేడే మెక్లీన్స్ కొనండి!

MACLEANS PEROXIDE TOOTH PASTE

కలెక్టరు అధ్వర్యాన ప్రతిజిల్లాకూ ఒక ప్లానింగ్ కమిటీ స్థాపనకు ఆలోచన

అసెంబ్లీలో మంత్రి భక్తవత్సలంగారి వివరణ: ఇరిగేషన్ డిమాండుకు సభ్యుల ఆమోదం

మదరాసు, మార్చి 10: జిల్లాకొక రచనా సంఘమును నిర్మించి క్రమేపీ ఆహారసంఘం, ఇరిగేషన్ కమిటీవంటి ఇతరకమిటీలను రచనా సంఘములో మిళితము చేయవలెనను విషయం ఆలోచన వున్నదనియు, కలెక్టరు అధ్యక్షతక్రింద సమావేశమవుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారు సూచనలు చేయగలరనీ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలం నేడు అసెంబ్లీలో ఇరిగేషన్ డిమాండుమీద జరిగినచర్చకు సమాధానమిచ్చుచూ చెప్పిరి.

ఆంధ్రప్రాంతి వ్యవహారముల చూచుటకు ప్రత్యేక ఇంజనీరును వేయుట సాధ్యపడదనిరి.

పబ్లిక్ వర్క్సు మంత్రి చర్చకు సమాధానమిచ్చుచూ, ఈ విషయములో ప్రభుత్వమువారు ఎదుర్కొనవలసిన కష్టములను సభ్యులు గమనించవలెననిరి. అనంతాచారిగారు గౌరవ సభ్యులను వచ్చి తుంగభద్ర ప్రాజక్టు నిర్మాణమును చూడవలెనని ఆహ్వానించిరి. వారి ఆహ్వానము ప్రకారం సభ్యులు పల్లి చూడవలెను. తుంగభద్ర ప్రాజక్టువల్ల నిర్వాసులు అయ్యేవారి పునరావాసము గురించి ప్రభుత్వము ఉదారభావముతో పరిశీలించుచున్నారు. వారికి న్యాయమైన పరిహారమిచ్చెదరు. రామనాథపురంలో నీటి వసరులు లేవు. ఆ జిల్లాసభ్యులు తమకు ఏమీ చేయలేదని చెప్పిరి. అది నిజముగాదు. కొన్ని చెర్వు స్కీములు మంజూరుచేసియున్నాము. ఆ జిల్లాకు ఎక్కడ నుండి నీరుతీసుకొని వచ్చుటకు వీలవున్నా తీసుకొని వచ్చెదము. అమెరికాలో 6 ఏళ్లకొకసారి అరుంధతి వానవుండే ప్రాంతమునకు 8 వందల మైళ్ల నుండి తీసుకొని వచ్చినారు. అసాధ్యము ఏదీకాదని కొందరు చెప్పిరి. చెట్టినాడ్ రాజా కావేరీజలమును రామనాథ్‌కు తీసుకొని రావలెననిరి. కాని, కావేరీలో తగినంత నీరు లేదు. కల్లారుపది నీరును ఉపయోగమునకు తెచ్చుటకు ప్రయత్నించెదము. ఇరిగేషన్ విషయములోగాని, మరే విషయములో గాని కొరవలను కొట్టి గ్రద్దలకు వేయుట ప్రభుత్వ విధానము కాదనిరి. పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో అవినీతి లంచగొండితనము ఎక్కువగ యున్నదని, ప్రబలముగ యున్నదని కొందరు అనిరి. అందరిని చేర్చి అట్లా అనుట సబబుకాదు. ఉద్యోగులలోనే గాక అనధికారులలో కూడ అవినీతి యున్నది. ప్రజలు కూడ అవినీతి నిర్మూలకు తోడ్పడవలెను. చాలకేసులలో ఆరోపించిరుజువుకు వచ్చేటప్పటికి గైరు హాజరు అవుతున్నారు. అవినీతిలేకపోలేదు, మామూలుగ ఉన్నవి. ప్రజలు లంచగొండి నిర్మూలనకు ప్రభుత్వముతో సహకరించవలెను. ఈ ఉద్యోగుల పనికత్తిమాదసాముగ వున్నది. జిల్లాలో సమగ్ర అభివృద్ధికిగాను ప్రతిజిల్లాకు ఒక రచనా సంఘము వేయుటకు ఆలోచించుచున్నాము. ఈరచనాసంఘము అప్పుడప్పుడు సమావేశమై జిల్లా అభివృద్ధికి సూచనలు చేయుచుండును. చిత్తూరు సభ్యులు సస్యాభివృద్ధిస్కీములు వృధా అయినవనిరి. మజీద్ వానలు రావని ప్రభుత్వము గ్రహించవలసినదనిరి. వాన రాకపోకలు గురించి తెలుసుకోనేటంత ప్రజ్ఞ మాకులేదు వారికి వుంటే సహాయము చెప్పవచ్చును. వాసలు లేనందుకు ప్రభుత్వమును నిందించి ప్రయోజనములేదు. సస్యాభివృద్ధి, చెర్వుస్కీములను ప్రాంతములవారీగాక వీలున్నచోట నిర్మించెదరు. సిద్ధమైన స్కీములను మంజూరు చేయుచుందుము. ప్రాంతీయ భావము, భాషాభిమానము మాకు లేదు. కృష్ణాజిల్లాలో చాల స్కీములు మంజూరు చేసియున్నాము. రాయలసీమలాంటి ప్రాంతములు జిల్లాలో కూడ వున్నవనీ వానిని విడదీసి చెప్పవలెనను చున్నాను. అది సాధ్యముకాదు. సుమారుగ మెరకప్రాంతము, పల్లపుప్రాంతమని విభజించియున్నాము. అంతకుమించి విమర్శగ చెప్పుటకు వీలులేదు. మైనరువర్క్సును పి. డబ్ల్యు. డి. క్రిందికి మార్చుటకు వీలులేదు. అందువలన సిబ్బందిని పెంచవలసివచ్చును. ఖర్చు విపరీతముగ పెరుగుతుంది. కృష్ణా పెన్నారు ప్రాజక్టును వెంటనే తీసుకొనుటకు ప్రయత్నించవలెనని కొందరు సూచించిరి. కొత్తకనుమ కౌల్వ స్కీము కృష్ణా-పెన్నారు స్కీమును కలుపవలెనన్న చాల చిక్కులు కనిపించుచున్నవి. టన్నెలు వేయుటకు రు 25 కోట్లు కావలెను. పరిశీలన జరుగుచున్నది. అంచలు, అంచలుగ పని ప్రారంభించిచేయుట గురించి పరిశీలించుచున్నారు. ఇండియా ప్రభుత్వ సహాయములేనిదే కృష్ణా పెన్నారు రామపాదసాగర్ ప్రాజక్టులను తీసుకొనుటకు వీలులేదు. ఒకస్కీమును మరొకస్కీముతో పోల్చుటకు వీలులేదు. అందువలన చాలనష్టము వున్నది. పెద్దప్రాజక్టులకు చాల కోట్లు కావలెను. ప్రజలు విరాళములు ఇచ్చినా ప్రభుత్వము సాహసించి ప్రారంభించలేము. ఈస్కీములను విరమించామనుటకు వీలులేదు. వీని విషయమై రచనా సంఘముతో సంప్రదించెదమనిరి.

తమ్మిలేరు ప్రాజక్టు అంతా సిద్ధమగుచున్నదనియు, ఈ ఏడు ఎత్తుకొనవచ్చు ననియు మంత్రిగారు చెప్పిరి. కృష్ణా, తంజావూరు జిల్లాల్లో ముంపు నివారణకు ప్రణాళికలు ప్రారంభింపబడినవి. గోదావరి, కృష్ణా డెల్టాల్లో, చిన్నచిన్న ముంపులన్నీ నివారించవలెననీ మేము ఉత్తర్వు చేసినాము. పెద్దముంపులుగూడా నివారించగలము. ఐతే కౌల్వలు హెచ్చుకాలం తూనివేయుటకు రైతులు అంగీకరించవలెను.

వంశధార ప్రాజక్టు గురించి సమగ్రపరిశీలన జరుగుచున్నది. ఈప్రాజక్టు చాల ఉపయుక్తమైనదని ప్రభుత్వమువారు సిద్ధపడుచున్నారు.

ఆజామ్‌జాహీ మిల్లు కార్మిక సంఘం

అధ్యక్షుని ఎన్నిక వివరములు

వరంగల్లు, మార్చి 1: ఇటీవల యిన్నటి ఆజామ్‌జాహీ మిల్లు కార్మికసంఘ నాయకత్వమునకై ఏర్పడిన పోటీ ఫలితముగా రెండు సంఘముల స్థాపన జరిగినట్లు పాఠకులకు విదితమే. అధ్యక్ష పదవి ఎన్నిక వివరములు ఇందు ప్రకటించుచున్నాము.

ఫిబ్రవరి 28 న మిల్లు కార్మిక సంఘ సర్వసభ్య సమావేశము రామమూర్తినాయుడుగారి అధ్యక్షతన ఆరంభమయినది. కొందరి సభ్యత్వములపై వాదోపవాదములు జరిగినవి. పోలీసు బందోబస్తు కల్పించకోనగా సభ సద్దుమణిగినది.

అధ్యక్ష పదవికి ఎం. ఎస్. రాజలింగం, ఇ. మధుసూదనరావుగార్లపేర్లు సభ్యులు సూచించిరి. రెండింటి చేతుల లెక్కింపు సాధ్యపడలేదు. ఓటర్లను ఇరుపక్షములవారు చికాకుపరచిరి. ఈ గందరగోళము వలను రాజలింగంగారు ఎన్నిక నిలుపుదల చేయించుమని మేజిస్ట్రేటును కోరిరి. రెండవ పక్షము వారిలో ఒకరుకూడా యిట్టి సూచననే అధ్యక్షునికి చేసిరి. కాని అధ్యక్షుడు ఎన్నికలను కొనసాగించ నిశ్చయించిరి. అందుపై రాజలింగంగారు తమ అనుచరవర్గముతోపాటు సభనువీడిపిల్లి, ఆ ప్రక్కనే మరొకచోట సభ జరిపి, ఎన్నికలు నిర్వహించిరి. ఇందు అధ్యక్షుడుగా రాజలింగం, ఉపాధ్యక్షుడుగా ఎల్. రాజయ్య, కార్యదర్శిగా పి. నరసింగరావు, సహాయ కార్యదర్శిగా ఎ. బుచ్చయ్య నిర్వాహక కార్యదర్శులుగా రామస్వామి, అబ్బాస్‌ఖాన్ కోశాధికారిగా జి. కొమారయ్యగార్లు ఎన్నికైనట్లు ప్రకటించిరి.

రెండవ పక్షమువారు జరిపిన ఎన్నికలో అధ్యక్షుడుగా ఇ. మధుసూదనరావు, ఉపాధ్యక్షుడుగా కె. పరమాత్మ, కార్యదర్శిగా అదవల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా రాజా నారాయణ, కోశాధికారిగా బి. నారాయణ, నిర్వాహక కార్యదర్శులుగా రాఘవులు గోవిందులుగార్లు ఎన్నికైరి.

కార్మికుల సమావేశము

వరంగల్, మార్చి 7: ఆజంజాహిమిల్లు కార్మికసంఘ సర్వసభ్య సమావేశము ఈ 6 న ఎం. ఎస్. రాజలింగంగారి అధ్యక్షతనుజరిగినది. నూతనకార్యదర్శి పి. నరసింగరావుగారు తమకు పూర్వకార్యదర్శి అధికారదత్తము గావించలేదనియు, ఈ విషయమును ట్రేడ్ యూనియన్‌లకు తెలియజేసితిమనియు పలికిరి. గత 26 నాటి ఎన్నికలలో కార్మికులు ప్రకటించిన క్రమశిక్షణను అభినందించిరి. సెలవులు, బోనస్సు తదితర విషయములను గూర్చి కొన్ని తీర్మానములు చేసిరి. స్వ. వి.

'కట్టగుడ్డకూడాలేని వట్టి నిరుపేదను నేను'

కోర్టులో రజీవాదన: అడ్వొకేట్ జనరల్ ఆక్షేపణ

సికింద్రాబాదు, మార్చి 10: మాజీ మంత్రుల కేసులో ముద్దాయియైన కాళం రజ్వీ తాను వట్టి నిరుపేదనని, కాబట్టి తనకు ప్రస్తుత కేసుకు సంబంధించిన అధికార పత్రాలన్నీ ఉచితంగా ఇప్పించమని నేడు కోర్టులో విన్నవించుకొన్నాడు." మాదు ముక్కల్లో చెప్పవలసివస్తే, నాది అనదగింది నావద్ద ఏమీలేదు; ఇందుకుకా? కట్టుకొనుటకు సొంతి గుడ్డలుకూడా లేనివాణ్ణి నేను. నాబంటివిూద ఇప్పుడున్నవి జెయిలువారివి" అంటూ, స్పెషల్ జడ్జి యన్. కుమారయ్యగారు మంత్రులకేసు విచారణ ఎత్తుకోగానే ఇవాళ ఉదయం రజ్వీవిన్నవించుకొన్నాడు.

రజ్వీ కోరికను న్యాయమూర్తి మంజూరు చేశాడు. అధికార పత్రాలన్నీ ఉచితంగా ఆయనకిచ్చేటట్లు ఆజ్ఞాపించాడు.

పోబుల్లాఖాన్ హత్య కేసులోనూ, బీబీనగరు కేసులోనూ హైకోర్టులో తన పక్షంగా వాదించడానికి రజ్వీ ఘనులైన ఇద్దరు ఇంగ్లీషు న్యాయవాదులను ఏర్పాటు చేసుకొన్నాడనీ, అటువంటివాడు కోర్టు కాగితాలాక్షెల్లించుకోలేనవడం ఏమి సబబనీ అడ్వొకేట్ జనరల్ ఆక్షేపించాడు.

హైకోర్టులో తాము రజ్వీతరఫున వాదిస్తూ వచ్చింది ఆయన స్నేహితులు అందజేస్తూ వచ్చిన విరాళాల మూలంగానని, రజ్వీ దగ్గర డబ్బు లేకపోవడం నాకుబాగా తెలుసునని తదితర ఏడుగురు ముద్దాయిల తరఫున వకాలతు పుచ్చుకొనిమకెన్నాగారు చెప్పారు.

ఈకేసు మళ్లీ విచారణ 17-వ తేదీనాడు జరుగుతుంది.

ప్రొద్దుటూరు సమీప గ్రామంలో కొట్లాట

ఒకరి మరణం: 21మందికి గాయాలు

మద్రాసు, మార్చి 10: ప్రొద్దుటూరుకు సమీపంగా వున్న ఉప్పూర్ గ్రామంలో, యిరుకక్షుల గ్రామస్థులకు బరిసెలతో, తుపాకులతో కొట్లాట జరిగినది. కంభం వెంకటరెడ్డి అను ఆయన బరిసెతో పొడిచి చంపబడెను. 21 మందికి గాయములు తగిలెను. గాయములు తగిలినవా రందరినీ ప్రొద్దుటూరు ఆస్పత్రిలో చేర్చడమైనది. జమ్మలమడుగు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఐ. వి. సుబ్బారావునాయుడు, ప్రొద్దుటూరు పోలీసు ఇన్‌స్పెక్టర్‌తో సహా గ్రామమునకు వెళ్ళి పరిస్థితిని అదుపులోకి తెచ్చిరి. పోలీస్ ఇన్‌స్పెక్టర్ యస్. ఓబులపతి, సబ్‌ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు నిమిత్తం ఆ గ్రామమునకు వెళ్ళిరి.

కడపజిల్లాలో మద్యనిషేధ నేరములు

కడప, మార్చి 4: ఈజిల్లామద్య నిషేధ సలహాసంఘ సభ్యులు నిన్న జిల్లాకలెక్టరు సి. వి. వేకటానందమూర్తిగారి అధ్యక్షతను సమావేశమైరి. జిల్లామద్య నిషేధ శాఖాధికారి ముస్తాఫాఖాన్‌గారు, డి సెంబరులోనున్న నేరముల సంఖ్య 302 కాగా, జనవరిలో 334 కు పెరిగినదని తెలిపిరి. ఇందు 79 కేసులు పోలీసుశాఖవారే పట్టుకొనినరియు, ఎర్రగుంట్ల సబ్‌ఇన్‌స్పెక్టరు 900 తులాల గంజాయి స్వాధీనపరచుకొన్నారనియు తెలిపిరి. ఈగంజాయి మొత్తమును శ్రీశైల పర్వత వాసులైన చెంచులవద్ద క్రయముచేసియున్నట్లు ప్రకటించిరి.

మట్కా దినుసులు, దొంగసారాయి రవాణాలను అరికట్టుటకుగాను సంచార సిబ్బందిని ఏర్పాటు చేయనున్నామనిరి.

మద్యనిషేధశాఖ అమలువలన నష్టపోయిన వారి అభివృద్ధికై నియమితులైన ప్రత్యేకాధికారి తన నివేదికను సమర్పించుచూ, రు. 2,21,916 ల మూలధనము కల 401 సర్వార్థ సంఘములు ఏర్పడియున్నట్లు తెలిపిరి. 42 హుండీలద్వారా రు. 334-11-6 లు సేకరణయైనట్లును, ఈమొత్తమును 10 సంఘములకు పంచియున్నట్లును తెలిపిరి. (స్వ. వి)

జనాభా లెక్కలు

తిరుపతి

తిరుపతి మార్చి 7: ఇటీవలి జనాభా లెఖల ప్రకారం తిరుపతి జనసంఖ్య 25820 ఇందుపురుషులు 12796, స్త్రీలు 12624 పురుషులలో అక్షరాస్యులు 7812 స్త్రీలలో 3583, కొండకీకులు యిద్దరు. (స్వ. వి.)

కర్నూల్

కర్నూల్, మార్చి 6: గత నెలలో జరిగిన జనాభా లెక్కల ప్రకారం కర్నూలు మునిసిపల్ యెల్లలలో 60, 110 మంది ఉన్నట్లు తేలినది. యిందులో 30,500 పురుషులు 29,610 స్త్రీలు. చదువుకున్నవారు మొత్తం 21629. యిందులో 15094 పురుషులు, 6535 మంది స్త్రీలు. పురుషులలో చదువు వచ్చినవారు నూటికి 49.5 స్త్రీలలో 22.09. మొత్తం జనాభాలో చదువువచ్చిన వారు నూటికి 35.98.

1941 జనభా లెక్కలలో కర్నూలులోనున్న జనసంఖ్య 41314 మాత్రం. అనగా యిప్పుడు నూటికి 45.51 వంతు హెచ్చినది. (స్వ. వి.)

కడప

ఇటీవలి జనాభాలెక్కల ప్రకారం యీ పట్టణజనాభా 37446 పురుషులు, 19147 స్త్రీలు 18299. పురుషులలో అక్షరాస్యులు 58% స్త్రీలలో అక్షరాస్యులు 28%. 1941 జనాభా లెఖ్ఖ ప్రకారం మొత్తంజనసంఖ్య 28246.

ధర్మవరం

ధర్మవరము, మార్చి 9: ఇటీవల జరిగిన జనగణనమువలన ఈ తాలూకా జనాభా 1,14,000 వున్నట్లు తేలినది. 1941 లో 1,08,000 మాత్రమేనని తెలియుచున్నది.

తిరుపతి పురపాలక సంఘం

తిరుపతి, మార్చి 8: ఈ పురపాలక సభ్యులు నిన్న సి. ఎస్. రామయ్యగారి అధ్యక్షతను సమావేశమై చిత్తూరుజిల్లా వాస్తవ్యుడు డా॥ సి. ఆర్. రెడ్డిగారి మృతికి సంతాపమును ప్రకటించిరి.

ఈ పట్టణములో రోడ్లు అభివృద్ధికిగాను లోగడనే తయారై ఇప్పటికి రెండు రోడ్లు నిర్మాణముకూడా జరిగిన పంచవర్ష ప్రణాళికననుసరించి 1951-52 లో చేయబోవు రెండు తారురోడ్లకు పురపాలక సంఘమునకు అర్థగ్రాంటునుకానీ, అప్పునుగానీ యీయలేమని పంపిన ఉత్తరమును ప్రభుత్వము పునరాలోచించవలెనని తీర్మానించిరి.

భద్రాచలం తాలూకాకు బియ్యం సప్లై

భద్రాచలం, మార్చి 10: జిల్లా సప్లయిఆఫీసర్ గారు, యీ తాలూకాకు 4 వేల బస్తాల బియ్యం కేటాయించినట్లు, బోకు వ్యాపారులకు కట్టుబట్టమైన ఉత్తర్వులిస్తూ యీ బియ్యమును, రాజమండ్రి నుండి త్వరగా తెప్పించుటకు స్థానిక రెవన్యూ అధికారులు యేర్పాట్లు చేయుచున్నట్లు, అధికార వర్గాల ద్వారా నేడు తెలియ వచ్చినది. అయితే ఒక వ్యాపారస్థులకు కేటాయించిన బియ్యం బస్తాల బియ్యమును తెప్పించుటకు యిష్టపడలేదట.

తాలూకాలో మిగులు ప్రాంతాల (కుమువరం) నుంచి, తహసీల్దారుగారు తెప్పించుచున్నారు. ఈ తాలూకా దుమ్ముగూడెం నుంచి బియ్యం రవాణా కానుండా పెట్టిన నిర్బంధములు విషయమై పోలీసు అధికారులను విచారించగా యీనిర్బంధాలు యిప్పుడు అమలులో లేవని అయితే దొంగ వ్యాపారము సాగించేవారిని పట్టుకొనక తప్పదని, చెప్పిరి.

శ్రీరామనవమి ఉత్సవమునకుగాను ప్రత్యేకంగా వేయి బస్తాల ధాన్యం కేటాయించబడినది. (స్వ. వి.)

కడపజిల్లాలో 25 రిలీఫ్ షాపుల స్థాపనకు ఏర్పాట్లు

కడప, మార్చి 4: ఈ జిల్లా ఆహార సంఘ సభ్యులు నిన్న కలెక్టరు సి. వి. వేకటానందమూర్తిగారి అధ్యక్షతను సమావేశమైరి. జిల్లాలో రేషనురద్దు జరిగిన ప్రాంతములలో వున్న మొత్తములతో కలిపి 435 టన్నుల బియ్యము, 63 టన్నుల గోధుమ, మైదా, 192 టన్నుల మెట్ట ధాన్యములు నిలువయున్నవనియు, ఇవి సుమారు 3 వారములకే సరిపోవు ననియు కలెక్టరుగారు తెలిపిరి.

గ్రామ ప్రాంతముల రేషనింగు రద్దుకు పూర్వము సెలవరి కోటాలను అందచేయుటలో పెనుకాడిన విజయవాడ పట్టణము, ఇప్పుడు అన్ని కోటాలను సకాలముకే సరఫరా చేయించు చున్నదని కలెక్టరుగారు పలికిరి. ఫిబ్రవరి కోటా 300 టన్నులు సుట్టిన వనియు, మార్చికోటా త్వరలో రాగలదనియు తెలుపుతూ, ఫిబ్రవరి తాలూకు గోధుమ కోటా 100 టన్నులలో ఇంకను 40 టన్నులు అందవలసి యున్నదనిరి. మెట్ట ధాన్యములు నిలువలు ప్రస్తుతము సరిపోవచ్చు ననియు, చక్కెర పరిస్థితిలో అభివృద్ధి కనుపించిన దనియు తెలిపిరి.

ఈ జిల్లాలో తీసికట్టుగావున్న యేకొన్ని మేజరు పంచాయతీలలో 25 రిలీఫ్ షాపులను స్థాపించ నున్నామనియు, వీనిద్వారా వ్యవసాయ దారులు కాని వారికి రోజుకు 6 ఔన్సుల మెట్ట ధాన్యములు సరఫరా చేయుచున్నదనియు, కృష్ణపేట ఆనోపీ ఆదా. శక్తి సూరదాస్ దర్జ్ డాక్టర్. 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 గానమంద (రి) సి. ఎస్ మోహన్ డి. కె పట్టమ్మాళ్. 1-50 తెలుగునవార్తలు. 4 వాద్యసంగీతం (రే).

సా 5-30 వల్లపీస్ మాలతీదేవి. 6 ఆంగ్లమునవార్తలు. 6-10 హిందీలోవార్తలు. 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి ఈవారికి వేదులగేయం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము. 7 తెలుగునవార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం రామదాసు భజనావళి గోష్ఠిగానము. 7-30 ప్రమాణ అనువదనములు సహకార ఆవసరములు పసంగం సి. వి. కృష్ణయ్య. 7-45 (ఎ) వలె. 9-15 సుయోధన తమిళమున వద్యనాటిక. 9-30 తెలుగు సూర్ వి. శ్రీనివాసాచారియర్. 10 (ఎ) వలె. 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ 7 తెలుగునవార్తలు. 7-15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష. 7-20 తెలుగుపాటలు (రి). 7-30 సంగీత ప్రవేశకుల కార్యక్రమం. 8 ఆంగ్లమునవార్తలు 8-15 దాదాఘజల్ మాహూద్ బేగ్. 8-30 గీరభజన్ సుశీలా సుందే. 8-40 సితార్ కె. ఇ. జానువ 8-50 దాదా ఇబ్రహింబేగ్.

మ 12-30 కూలమ గళం ఆర్. జయలక్ష్మి. 1 మహిళామండలి పున్నమ జానిరిలోయా రాయప్రోలు గేయము ఆరోగ్యము ఆచారము నాగరికత ప్రసంగం వి. విశాలాక్షి వయోలిన్ వాద్యము కుటుంబచిట్కాలు ప్రసంగం జె. పరలక్ష్మి. 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 హిందీలోవార్తలు. 1-50 సినిమ సంగీతం (రి). 2-10 (బి) వలె. 4 (బి) వలె. 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా 5-30 టి. ఎస్. నారాయణరావు వయోలిన్ 6 ఆంగ్లమున వార్తలు. 6-10 స్థానికప్రకటనలు వాతావరణము. 6-20 ఆర్. రాజగోపాలన్. 7 గీతమంజరి (రి). 7-30 రమణప్రసంగం. 7-45 మన్నార్‌గుడి రాజగోపాలస్వామి. 9 ఆంగ్లమునవార్తలు. 9-15 హిందీ పాఠము. 9-30 (బి) వలె. 10 వాద్యసంగీతం (రి). రవమ్మాళ్ వీణ టి. ఆర్. మహాలింగం వేణువు. 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ 7 తెలుగునవార్తలు. 7-15 వైకం సరస్వతి (రి). 7-30 (ఎ) వలె.

మ 12 కార్మికుల కార్యక్రమం. 12-30 (ఎ) వలె. 1 గీతమాలిక (రి). 1-30 (ఎ) వలె. 1-40 సినిమ సంగీతం (రి). 1-50 తెలుగునవార్తలు. 2 సారంగి విలయవిద్వాంసుడు. 2-15 ఆర్. జయలక్ష్మి వీణ 4 పి. మహాలింగం వి. సుబ్రహ్మణ్యం.

సా 5-30 (ఎ) వలె. 6-20 సాయంసంగీతం (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి ఈవారికి వేదులగేయం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము. 7 తెలుగునవార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం రామదాసు భజనావళి గోష్ఠిగానము 7-30 ప్రమాణ అనువదనములు సహకార ఆవసరములు పసంగం సి. వి. కృష్ణయ్య. 7-45 (ఎ) వలె. 9-15 సుయోధన తమిళమున వద్యనాటిక. 9-30 తెలుగు సూర్ వి. శ్రీనివాసాచారియర్. 10 (ఎ) వలె. 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ 7 తెలుగునవార్తలు. 7-15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష. 7-20 తెలుగుపాటలు (రి). 7-30 సంగీత ప్రవేశకుల కార్యక్రమం. 8 ఆంగ్లమునవార్తలు 8-15 దాదాఘజల్ మాహూద్ బేగ్. 8-30 గీరభజన్ సుశీలా సుందే. 8-40 సితార్ కె. ఇ. జానువ 8-50 దాదా ఇబ్రహింబేగ్.

మ 12-30 గీరసంసార్ (రి). 1 ఘజల్స్ 1-10 సి. గీరసుద (రి). 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 వీణ (రి). 1-50 తెలుగునవార్తలు.

సా 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం. 6 ఆంగ్లమునవార్తలు. 6-10 స్థానికప్రకటనలు. 6-20 ఘజల్స్ ఇబ్రహింబేగ్. 6-35 భజన్ సుశీలాసుందే. 6-45 గ్రామసీమ బందరాకీర్ కొలువులు గాంగ్ సుజ్ దూర్ ప్రసంగం వయోలిన్‌పై జానపదగానం. 7 తెలుగునవార్తలు. 7-15 గ్రామసీమ వల్మాటి వీరచరిత్ర బుర్రకథ విశేషాలు హారతి లోపలు వాతావరణము. 8-15 శ్రమవుపైనావచు పిల్లకి పెద్దలెచ్చు ప్రసంగం ఐ సుబ్బస్వారీదేవి 8-30 ఎస్. సుబ్రహ్మణ్యం. 9 ఆంగ్లమునవార్తలు. 9-15హిందీలోవార్తలు. 9-30 ఒకఘడ్డ ఒకరూపాయి నాటిక. 9-55 దాదా ఇబ్రహింబేగ్. 10-5 సుశీలాసుందే. 10-15 ముగింపు.

ప్రభుత్వపరిపాలనా విధానం

డా॥ జైసూర్య విమర్శ

రాజమండ్రి, మార్చి 7: నిన్న సాయంత్రం సుబ్రహ్మణ్య హైదానములో, ఆచంటల రామలింగారావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో, డా॥ యస్. యం. జయసూర్య (పేజర్ యం. జి. నాయుడు మేనల్లుడు) గారు ప్రసంగించునపు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి, ప్రజలలో మునుపటి ఉత్సాహం కన్పించకపోవడానికి కారణం, ప్రభుత్వానికి పరిపాలన ప్రజలదక్షత లేకపోవడమేనని, నిముషమునకొకపద్ధతి మార్చడం నుంచిదికాదని అనిరి. స్వతంత్రం వచ్చినా బ్రిటిష్‌వారి పంథాను అనుసరించుటకు ప్రయత్నించుటవల్ల నే, దేశానికి అనేక చిక్కులు వచ్చిపడినవని, ప్రజాస్వామ్యమునకు అనుగుణమైనప్రణాళికను మనప్రభుత్వంలోచించి అమలు జరుపవలెనని చెప్పిరి. ఆహారసమస్య విషయం ప్రస్తావించుచు, తిండిగింజలు రెక్కువగా పండించమని ప్రచారం సాగించినంతమాత్రమున ప్రయోజనములేదని, రైతులకు కావలసిన వ్యవసాయ పరికరములను సప్లయి చేయవలెనని అనిరి. ఆంధ్రరాష్ట్రం విషయం చెబుతూ, తెలంగాణా ఆంధ్రరాష్ట్రమునకు వెందినది. ఎప్పటికైనా, తెలంగాణాలోకూడిన విశాలాంధ్ర ఏర్పడి తీరుననిరి. విశాలాంధ్రకై రంగారావు తెలంగాణాలో చేయుచున్న కృషిని విమర్శించుచూ, అక్కడ ఆయన, కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యమను పేరుతో, నోరుబరి రైతులనుకూడగట్టుకొని వ్యవహరించు చున్నారని వారి ప్రయత్నం తెలంగాణా ప్రజాబాహుళ్యానికి సమ్మతంగా లేదని, యిక ఆంధ్రరాజకీయములలో, వెంకట్రావు, రంగా, ప్రకాశం పట్టాభిగార్ల మధ్య వివాదము నిష్ప్రయోజనకంగా ఉన్నదని అనిరి. జైసూర్యగారి ఆంగ్ల ప్రసంగమును, లంకసుందరంగారు తెలుగులోనికి అనువదించి చెప్పిరి.

విజయవాడ బియ్యపుపూల్‌తో తగాదా పరిష్కారం

విజయవాడ, మార్చి 7: బియ్యపుపూల్‌తో వచ్చిన తగాదాలమూలంగా కొన్ని దుకాణాలు బియ్యం తీసుకోలేదని, అనేకులకు బియ్యం దొరకకపోయినట్లు పాఠకులకు విదితమే. రెండు రోజులు ఈ ప్రతిష్టంభన తరువాత నిన్నటినుంచి తిరిగి అన్ని దుకాణాలు బియ్యం తీసుకుంటున్నవి. దుకాణదారులవద్ద నుంచి పూల్ వారు అదనంగా డబ్బు వసూలు చేయనక్కర్లేదని ప్రభుత్వం ఉత్తరువులు చేశారట. ప్రస్తుతం శేరు 0-6-9 కు అమ్మమనికూడా ఆదేశించారు. (స్వ. వి.)

రేడియో

మార్చి 13 మంగళవారం

విజయవాడ

ఉ 7 తెలుగునవార్తలు. 7-15 సంగీతశిక్షణ. 7-30 సంగీతమామిడి వీరరాఘవయ్య వయోలిన్. 8 ఆంగ్లమున వార్తలు. 8-15 విజయవాడ రేడియోఆర్కెస్ట్రా.

మ 1 చిత్రవాణి (రి) [illegible] సుందరిశర కృష్ణపేమ ఆనోపీ ఆదా. శక్తి సూరదాస్ దర్జ్ డాక్టర్. 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 గానమంద (రి) సి. ఎస్ మోహన్ డి. కె పట్టమ్మాళ్. 1-50 తెలుగునవార్తలు. 4 వాద్యసంగీతం (రే).

సా 5-30 వల్లపీస్ మాలతీదేవి. 6 ఆంగ్లమునవార్తలు. 6-10 హిందీలోవార్తలు. 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి ఈవారికి వేదులగేయం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము. 7 తెలుగునవార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం రామదాసు భజనావళి గోష్ఠిగానము. 7-30 అరాకరామన్న స్కెచ్ రచన ఆరవి. 7-45 ఆంధ్రదేశ జానపదగేయాలు. 8 వంకమామిడి వీరరాఘవయ్య వయోలిన్. 8-30 వల్లపీస్ మాలతీదేవి. 9 ఆంగ్లమునవార్తలు. 9-15 విశ్వవిద్యాలయాలకు ఆంగ్లమున కార్యక్రమం, 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము. 7-30 ఎస్. వి. పొందరరాజన్. 8 ఆంగ్లమునవార్తలు.

మ 12-30 కూలమ గళం ఆర్. జయలక్ష్మి. 1 మహిళామండలి పున్నమ జానిరిలోయా రాయప్రోలు గేయము ఆరోగ్యము ఆచారము నాగరికత ప్రసంగం వి. విశాలాక్షి వయోలిన్ వాద్యము కుటుంబచిట్కాలు ప్రసంగం జె. పరలక్ష్మి. 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 హిందీలోవార్తలు. 1-50 సినిమ సంగీతం (రి). 2-10 (బి) వలె. 4 (బి) వలె. 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా 5-30 టి. ఎస్. నారాయణరావు వయోలిన్ 6 ఆంగ్లమున వార్తలు. 6-10 స్థానికప్రకటనలు వాతావరణము. 6-20 ఆర్. రాజగోపాలన్. 7 గీతమంజరి (రి). 7-30 రమణప్రసంగం. 7-45 మన్నార్‌గుడి రాజగోపాలస్వామి. 9 ఆంగ్లమునవార్తలు. 9-15 హిందీ పాఠము. 9-30 (బి) వలె. 10 వాద్యసంగీతం (రి). రవమ్మాళ్ వీణ టి. ఆర్. మహాలింగం వేణువు. 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ 7 తెలుగునవార్తలు. 7-15 వైకం సరస్వతి (రి). 7-30 (ఎ) వలె.

మ 12 కార్మికుల కార్యక్రమం. 12-30 (ఎ) వలె. 1 గీతమాలిక (రి). 1-30 (ఎ) వలె. 1-40 సినిమ సంగీతం (రి). 1-50 తెలుగునవార్తలు. 2 సారంగి విలయవిద్వాంసుడు. 2-15 ఆర్. జయలక్ష్మి వీణ 4 పి. మహాలింగం వి. సుబ్రహ్మణ్యం.

సా 5-30 (ఎ) వలె. 6-20 సాయంసంగీతం (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి ఈవారికి వేదులగేయం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము. 7 తెలుగునవార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం రామదాసు భజనావళి గోష్ఠిగానము 7-30 ప్రమాణ అనువదనములు సహకార ఆవసరములు పసంగం సి. వి. కృష్ణయ్య. 7-45 (ఎ) వలె. 9-15 సుయోధన తమిళమున వద్యనాటిక. 9-30 తెలుగు సూర్ వి. శ్రీనివాసాచారియర్. 10 (ఎ) వలె. 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ 7 తెలుగునవార్తలు. 7-15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష. 7-20 తెలుగుపాటలు (రి). 7-30 సంగీత ప్రవేశకుల కార్యక్రమం. 8 ఆంగ్లమునవార్తలు 8-15 దాదాఘజల్ మాహూద్ బేగ్. 8-30 గీరభజన్ సుశీలా సుందే. 8-40 సితార్ కె. ఇ. జానువ 8-50 దాదా ఇబ్రహింబేగ్.

మ 12-30 గీరసంసార్ (రి). 1 ఘజల్స్ 1-10 సి. గీరసుద (రి). 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 వీణ (రి). 1-50 తెలుగునవార్తలు.

సా 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం. 6 ఆంగ్లమునవార్తలు. 6-10 స్థానికప్రకటనలు. 6-20 ఘజల్స్ ఇబ్రహింబేగ్. 6-35 భజన్ సుశీలాసుందే. 6-45 గ్రామసీమ బందరాకీర్ కొలువులు గాంగ్ సుజ్ దూర్ ప్రసంగం వయోలిన్‌పై జానపదగానం. 7 తెలుగునవార్తలు. 7-15 గ్రామసీమ వల్మాటి వీరచరిత్ర బుర్రకథ విశేషాలు హారతి లోపలు వాతావరణము. 8-15 శ్రమవుపైనావచు పిల్లకి పెద్దలెచ్చు ప్రసంగం ఐ సుబ్బస్వారీదేవి 8-30 ఎస్. సుబ్రహ్మణ్యం. 9 ఆంగ్లమునవార్తలు. 9-15హిందీలోవార్తలు. 9-30 ఒకఘడ్డ ఒకరూపాయి నాటిక. 9-55 దాదా ఇబ్రహింబేగ్. 10-5 సుశీలాసుందే. 10-15 ముగింపు.

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1951-52 సంవత్సరమునకు నెల్లూరుజిల్లాబోర్డు కెంబుల్ ప్రగ్ అండు మెకెరల్ డిస్టిలరీ కాంట్రాక్టు పనులు, కంటింజెంటు వర్కులు వగైరా పనులు చేయుటకు సీలు చేయబడిన టెండర్లు 1951 సంవత్సరం, మార్చినెల తే 26 ది సాయంత్రం మూడు గంటలలోగా నెల్లూరుజిల్లాబోర్డు ఆఫీసులో చేరుటకును పంపవలెను. టెండరు పరత్తులున్నూ పనులు చేయవలసిన వస్తువుల స్పెసిఫికేషన్లున్నూ నమూనాచేయబడిన ప్రతి ఫారమునకు రూ. 2-0-0 అక్షరములూ రెండు రూపాయలు ఖజానాలో నెల్లూరుజిల్లాబోర్డుకు జమకట్టి ఖజానా రసీదును జతపర్చిన అప్లికేషన్ మీద, జిల్లాబోర్డు ఆఫీసు నుండి పదరు ఆఫీసు పనిచేయు దినములలో పొందవచ్చును.

N. CHENCHURAMA NAIDU,
President, District Bord, Nellore.
d. 7—3—51.

వేలం ప్రకటన

కర్నూలు జిల్లా జడ్జిగారి ఉత్తర్వు మేరకు 1948 సం॥ అసలు నెం 17 నెం దావా డిక్రీందు కర్నూలుటౌన్ నరసింహరావుపేటలోని క్రింద వివరించిన స్థిరాస్తి దానివద్దనే 29-3-1951 తేదీన మధ్యాహ్నము 3 మొదలు 5 గంటలలోపల ఏలము చేయబడును. కడపటి హెచ్చు సవాలుదారు వెంటనే నాల్గింట భాగమునున్నూ పది దినముల లోపల తక్కిన మొత్తమునున్నూ చెల్లించవలెను. ఏలమును కర్నూలుజిల్లా జడ్జిగారు స్థిరపరచుదురు. విక్రయపత్రమునకు స్టాంపు వగైరా ఖర్చులు కొనువారే భరించవలెను. తక్కిన మరత్తులు మావద్దనుండేరకు.

ఆస్తి వివరం: కర్నూలు మునిసిపల్ నె 43/8 రు గల బంగళా బాస్తా నె 160/1 రు సైకిళ్లు 33 సెంట్లు 156 సెంట్లు, -రశ 1-89 సెంట్లు భూమిన్ని దానిలోని బంగళాయున్ను.

ఉప్పలూరు. విశ్వేశ్వరయ్య,
కర్నూలు 9-3-51. కమీషనరు

ఎం. అండ్ ఎస్. ఎం రైల్వే.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1951 మొదలు 1952 మార్చి 31 వరకు 12 నెలలు మద్రాసు సెంట్రల్‌లో సైకిల్ స్టాండువద్ద ఫీజు వసూలు చేసికొనుటకు టెండర్లు.

మద్రాసు సెంట్రల్ స్టేషను సైకిల్ స్టాండు వద్ద 1951 ఏప్రిల్ 1 మొదలు 1952 మార్చి 31 వరకు 12 నెలలు ఫీజు వసూలుచేసికొనుటకు సీలువేసిన టెండర్లు పంపగోరెదము టెండర్లు డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ సూపరింటెండెంటు, ట్రాఫిక్, రాయపురం, చే 1951 మార్చి 22 గురువారం 12 గం ల వరకు [redacted] టెండర్లు" అని వ్రాయవలెను. టెండరు ఫారములు, షరతులు మద్రాసు సెంట్రల్ స్టేషన్ సూపరింటెండెంటువద్దను, రాయపురంలోని డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) ఆఫీసువద్ద లభించును.

యస్. ఆర్ శర్మ,
చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.
మద్రాసు, 9-3-51.

మెషినరీ అమ్మకము

దిగువ తెల్పినవాటిని కొనుటకు

సీలువేసిన కవర్లలో ఆఫర్లు (Alternative Offers) పంపగోరెదము: (ఎ) సిమెంట్ హాలో బ్లాక్ మేకింగ్ ఫాక్టరీ (బి) సిమెంట్ హాలో బ్లాక్ మేకింగ్ ప్లాంటు, దాని పరికరములు (సి) ఫాక్టరీ బిల్డింగు. ఫాక్టరీ పైదా పేట కలెక్టర్ ఆఫీసుకు ఎదురుగా మౌంట్ రోడ్డుమీద ఉన్నది. (ఎ),(బి),(సి) అయిటములయొక్క అస్తుల పూర్తివివరము, అమ్మకపు షరతుల వివరము చైర్మన్‌గారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. టెండరు చేయదలచినవారు బయానాగా రు. 1000/-లు చెల్లించవలెను. టెండర్లు చైర్మన్‌గారికి ది. 31-3-1951 సా. 4 గం. ల లోపున చేరవలెను.

ఎ. రాఘవరెడ్డి, చైర్మన్,
మద్రాస్ సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు.
60, జి. ఎన్. రోడ్డు, త్యాగరాయనగర్,
మద్రాసు, ది. 8-3-51.